





# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 22, జూన్, 2023 16 పేజీలు


16 లో.. జిల్లాలో బలవర్ధక బియ్యం కొరతా!




## ఎమ్మెల్యే రాజయ్యపై సర్పంచ్ నవ్య సంచలన ఆరోపణలు





ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యపై మంగళవారం సర్పంచ్ నవ్య మరోసారి సంచలన ఆరోపణలు చేశారు. తనవద్ద ఉన్న ఆడియో రికార్డులు ఇవ్వాలని ఆయన అనుచరులతో ఒత్తిడి చేయిస్తున్నారని సర్పంచ్ నవ్య ఆరోపించారు.



# ఎమ్మెల్యే రాజయ్యపై సర్పంచ్ నవ్య సంచలన ఆరోపణలు

(మొదటి పేజీ తరువాయి..)

అప్పట్లో చేసిన లైంగిక ఆరోపణలకు సంబంధించిన టేపులు ఇవ్వాలని ఎమ్మెల్యే ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు తన భర్తకు మధ్య చిచ్చుపెట్టి ఎమ్మెల్యే రాజయ్య పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజయ్య చేసిన లైంగిక ఆరోపణల టేపులు బయటపెడతానని నవ్య వెల్లడించారు. ఇరవై లక్షలు ఇస్తా కాంప్రమైజ్ కావాలని తన మధ్య వర్తులతో ఒత్తిడి చేస్తున్నారని నవ్య ఆరోపణలు చేశారు. తన భర్తతో సహా ఎమ్మెల్యే రాజయ్యపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని మరోసారి ఫిర్యాదు చేస్తానని నవ్య తెలిపారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే రాజయ్యపై మహిళా సర్పంచ్ లైంగిక ఆరోపణలు తీవ్ర దుమారం లేపిన విషయం తెలిసిందే.. ఎమ్మెల్యే రాజయ్య తనను లైంగికంగా వేధిస్తున్నారంటూ హన్మకొండ జిల్లా జానకిపురం సర్పంచ్ నవ్య సంచలన ఆరోపణలు చేసింది. మాట విననందుకు తనపై రాజయ్య లైంగిక వేధింపులకు దిగుతున్నారని నవ్య పేర్కొంది. తనకు ఎమ్మెల్యే కాల్ చేసి బయటకు రమ్మంటున్నారని, నీ మీద కోరికతోనే పార్టీ టికెట్ ఇచ్చానని వేధిస్తున్నాడని నవ్య ఆరోపించారు. మరోవైపు నవ్య తనపై చేసిన ఆరోపణలను ఎమ్మెల్యే రాజయ్య ఖండించారు. కాగా, ఎమ్మెల్యే రాజయ్య వర్సెస్ ధర్మసాగర్ మండలం జానకిపురం సర్పంచ్ నవ్య ఎపిసోడ్‌లో ట్విస్ట్ చేసుకుంది. ఎమ్మెల్యే రాజయ్య తన భర్త ప్రవీణ్‌తోపాటు మొత్తం ఐదుగురిపై నవ్య బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనను డబ్బులు తీసుకోవాలని ఒత్తిడి చేసి బాండ్ పేపర్ రాయించుకోవాలని చూశారని నవ్య ధర్మసాగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఐతే నవ్య ఫిర్యాదు చేస్తున్న సమయంలోనే పోలీస్‌స్టేషన్‌కు ఆమె భర్త ప్రవీణ్‌సైతం వచ్చారు. తాను ఎమ్మెల్యే వద్దనుంచి రూ.7లక్షలు తీసుకున్నది నిజమేనని, ఆ విషయం తన భార్య నవ్యకు తెలియదని ప్రవీణ్ అంగీకరించాడు. ఎమ్మెల్యేకు వత్తాసు పలుకుతూ తన భార్యచేత బలవంతంగా అగ్రిమెంట్‌పై సంతకం చేయాలని ఒత్తిడి చేశానని విలేకరుల ముందు అంగీకరించారు. ఇప్పటికే అనేక మలుపులు తిరిగిన రాజయ్య, నవ్య ఎపిసోడ్ తాజాగా పోలీస్‌కేసు నమోదు కావడంతో ఈ కేసు ఎటువైపు వెళ్లుతుందోననేది ఉత్కంఠ నెలకొంది.

# ఘనంగా ఆచార్య కొత్తపల్లి జయశంకర్‌సార్ వర్ధంతి

## తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవంలో ఎమ్మెల్యే నరేందర్

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్‌సార్ వర్ధంతి సందర్భంగా వరంగల్ నగరం 28వ డివిజన్‌లోని విశ్వకర్మ వీధిలో ఉన్న జయశంకర్‌సార్ విగ్రహానికి పూలమాల వేసి ఆ మహనీయునికి ఘనంగా నివాళ్లర్పించిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. అనంతరం తెలంగాణ అవతరణ దశాబ్ధి ఉత్సవాలను పురస్కరించుకొని బుదవారం నిర్వహిస్తున్న తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ బట్టలబజార్‌లోని వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతేకాకుండా నియోజకవర్గంలోని పలు దేవాలయాలు చర్చ్‌లు, దర్గాలను సందర్శించి ప్రధానర్చకుల, మత పెద్దలతో కలిసి ప్రత్యేక పూజలు ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ సరోగసి బోర్డు మెంబర్ డాక్టర్ హరిరమాదేవి, కార్పొరేటర్లు బాలిన సురేషన, వస్కుల బాబు, ఫుర్ఖాన్, మరపల్లి రవి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమికి రమేష్‌బాబు, ముఖ్య నాయకులు కూచన క్రాంతి, ఫక్రుద్దీన్, డివిజన్ల అధ్యక్షులు, జిల్లా అధికారులు, ప్రముఖ వ్యాపార వేత్త, హలో మొబైల్స్ శ్రీను, ఆలయ చైర్మన్ కృష్ణమూర్తి, ఈవో రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.



# సిఎం సహాయనిధి చెక్కు అందజేత



**మల్హార్‌రావు, జూన్ 21, ప్రభాతవార్త**

మండలంలోని రుద్రారం గ్రామ పంచాయతీ పరిధిలోని పాత రుద్రారం గ్రామానికి చెందిన జాడీ లక్ష్మీ ఇటీవల అనారోగ్యానికి గురై ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొంది సిఎం సహయ నిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన ముఖ్యమంత్రి సహయ నిధి నుంచి మంజూరైన రూ.34వేల చెక్కును పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు బుధవారం అందజేశారు. అనంతరం రుద్రారం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన స్వర్ణాకర్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాఘవరెడ్డి, యాదగిరి రావు, నారాయణ, వెంకటేష్, సదానందం, రజనీకాంత్ పాల్గొన్నారు.

# దేవాలయంలో ఆధ్యాత్మిక దినోత్సవం

## - పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వనమా

**పాల్వంచ, జూన్ 21 – ప్రభాతవార్త:**

పాల్వంచ మండలంలోని జగన్నాథపురం – కేశవాపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మగుడి దేవాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని దేవాలయంలో ఆధ్యాత్మిక దినోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా దేవాలయాన్ని విద్యుత్ దీపాలంకరణ, పూల అలంకరణ, మామిడి తోరణాలు, అరటి పిలకలతో అందంగా అలంకరణ చేయడమైంది. దేవాలయంలో నిర్వహించిన కార్యక్రమాల్లో ముందుగా సుప్రభాత సేవ, వేదపారాయణ, పల్లకిసేవ, వరుణ హోమం, లక్ష కుంకుమార్చనలు, ఉంజల సేవ, దీపాలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు కోలాటం, సీహెచ్ శ్రీనివాస్ భగవతార్‌చే శ్రీ శివలీలలు హరిత కళా కాలక్షేపం, చిన్నారి వైష్ణవితో రాజరాజేశ్వరి



కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజల్లో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని దేశ ప్రజలు చల్లగా ఉండాలని నిర్వహించారు. ముందుగా దేవస్థాన సంప్రదాయం ప్రకారం వేద పండితులు, అర్చకులు, దేవస్థాన కార్యనిర్వాహణాధికారి రజనీకుమారి ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు గావించారు. ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షుడు మహిపతి రామలింగం, ఎన్‌వీఆర్‌కే ఆచార్యులు, బండి చిన్న వెంకటేశ్వర్లు, కిలారు నాగమల్లేశ్వరరావు, మాలోత్ సువాలి, గంధం వెంగళరావు, బేతంశెట్టి విజయకుమార్, ఆడెపు చిన వెంకటరామయ్య, కాటారపు లక్ష్మీనారాయణ, సంకా వెంకట రామారావు, పాయం పాపయ్య, జగన్నాథపురం సర్పంచ్ బానోత్ అనీత, దంపతులు, సేవ సమితి సభ్యులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యోగా భారత సంస్కృతికి ప్రపంచానికి ఆరోగ్య ప్రధాయిని

## ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కొడిమాల శ్రీనివాసరావు




**వరంగల్ జూన్21 ప్రభాతవార్త:**

యోగా భారత దేశ సంస్కృతికి ప్రపంచానికి ఆరోగ్య ప్రధాయినని పదవ అంతర్జాతీయ యోగ దినోత్సవంలో బాగంగా ఎవివి జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో యోగాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ మన బారత సంస్కృతికి ఖర్చు లేకుండా పూర్వికులు ఉచితంగా అందించిన గొప్ప ఆరోగ్య ప్రధాయిని అని అన్నారు. యోగాతో మానసిక శారీరకంగా ప్రశాంతత ఆరోగ్యంగా ఉండుటకు తోడ్పదుతుందని మనుసు చురుకుగా ఉండాలంటే ప్రస్థుత రోజుల్లో ఒక్కటే మార్గమని తెలిపారు. యోగాతో శారీరక సమతుల్యత ఆరోగ్యకరమైన జీవితం సుంధరమైన శరీరాకృతి అలసట తగ్గటకు జీవక్రియ మెరుగు పరుచుటకు ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. అధిక రక్తపోటు గుండెపోటు మధమేహం మానసిక ఒత్తిడి నుండి తీవ్రమైన రుగ్మతులనుండి కాపాడుతుందని చరిత్ర సాక్షిగా గురవులనుండి తేట తెల్లం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల విధ్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గోన్నారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

## కొండా సుస్మిత పటేల్ (చిట్టక్క)



**వరంగల్ జూన్21 ప్రభాతవార్త:**

కార్యకర్తలను అభామానులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని కొండా దంపతుల రాజకీయ వారసురాలు కొండా సుస్మిత పటేల్ (చిట్టక్క) అన్నారు. బుధవారం వరంగల్ తూర్పులో కార్యకర్తలను పరమార్శించి పర్యటిస్తూ ఉర్సు కరీమాబాద్‌లో గడ్డం యాదమ్మ జోజి మనుమరాలు శ్రీనిధి నూతన వస్త్ర ఫలపుష్ప అలంకరణలో పాల్గొని నూతన వస్త్రాలు బహుకరించారు. 37వ డివిజన్‌కు చెందిన పస్తం రేవతి ఇటీవల మృతి చెందగా వారి ఇంటికి వెల్లి పరమార్శించి హార్ధిక సహాయం అందజేశారు. 39వ డివిజన్‌కు చెందిన ఆర్‌పి సోమ మాధవి ఇటీవల ప్రమాధావాశాత్తు గాయపడగా సర్జరీ జరిగిందని తెలుసుకుని వారి కుటుంబాన్ని పరమార్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఖిలావరంగల్ తూర్పు కోటకు చెందిన మెడుదుల కుమార్ దశదిన కర్మ కార్యక్రమానికి పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాలులు అర్పించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ప్రొఫెసర్ జయశంకర్

# ఆశయ సాధనకు కృషి చేయాలి

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 21ః**

ప్రతి ఒక్కరు ప్రొఫెసర్ జయశంకర్‌సార్ ఆశయ సాధనకు కృషి చేయాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీలో టీబీజీకేఎస్ కార్యాలయం నందు నిర్వహించిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, టీబీజీకేఎస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పురుగులమందు తాగి యువకుడి ఆత్మహత్య

రఘునాథపల్లి, జూన్ 21 ప్రభాతవార్త : పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని మాదారం గ్రామంలో బుధవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం మాదారం గ్రామానికి చెందిన మద్దిబోయిన యాదగిరి–అంజమ్మ దంపతుల మూడవ కుమారుడు మద్దెబోయిన కృష్ణమూర్తి(25) వ్యవసాయ బావి వద్ద బీరులో మందు కలుపుకుని తాగి అపస్మారక స్థితిలో పడి ఉండగా గమనించిన గ్రామస్తులు 108కు ఫోన్‌చేసి జిల్లా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. కృష్ణమూర్తికి



మండలంలోని కంచనపల్లి గ్రామానికిచెందిన వారితో నాలుగు నెలల క్రితమే వివాహమైంది. దీంతో ఇటు మాదారం అటు కంచనపల్లిలో విషాదఛాయలు నెలకొన్నాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి హత్య

**-కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

ములుగు క్రైం, ప్రభాతవార్త: ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలంలో గల అనుమానాస్పదంగా వ్యక్తి హత్యకు కాబడిన సంఘటన సంచలనం సృష్టించింది. ఈ మేరకు మృతుడు కారు స్వామి (38) భార్య స్వప్న స్థానిక పోలీసులో సమర్పించిన ఫిర్యాదు ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి ... మాది వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం మాధవనగర్ కాలనీ, ఎల్లాయిగూడెంకు చెందినవారమని, ఎర్రగడ్డలో వాస్తవ్యురాలు కరవతి విజయ ఏదో గుర్తు తెలియని పరికరాలతో కొట్టి చంపిందని ఫిర్యాదులో పేర్కొంది. నా భర్త గత 15 సంవత్సరాలుగా తాడ్వాయి నందు ఎర్రగడ్డలో గల కరవతి విజయతో అక్రమ సంబంధం కలిగి ఉన్నాడని బుధవారం ఉదయం తెలిసిందని, మంగళవారం మధ్యాహ్నం 2:30 గంటలకు మా చిన్నాన్న కుమారుడైన దాసరి రాజు నా మొబైల్ ఫోన్ నుండి ఫోన్ చేసి మీ బావ తాడ్వాయి నందు ఎర్రగడ్డ ప్రాంతంలో చనిపోయాడని తెలిపి వెంటనే ఫోన్ కట్ చేసినాడని చెప్పగా ఈ విషయాన్ని నేను మా పెద్దలకు చెప్పి పెద్దలతో కలిసి తాడ్వాయి నందు ఎర్రగడ్డ ప్రాంతంలో కరవతి విజయ ఇంటి దగ్గరకు వెళ్లగా నా భర్త అక్కడ అనుమానాస్పద స్థితిలో చనిపోయి



ఉన్నాడని, నా భర్త తలపై రక్తపు గాయం, మర్మాంగం వాపుతో ఉండి తొడలపై గోకుడు గాయాలు ఉన్నాయని అని ఫిర్యాదులో పేర్కొంది. కాగా మృతుడికి కొడుకు, కుమార్తె ఉన్నారు. ఈ విషయమై పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# పిడుగు పడి ఎద్దు మృతి

గోవిందరావుపేట ప్రభాతవార్త: మండలంలోని బాలాజీ నగర్ గ్రామానికి చెందిన అజ్మీర సారయ్య అనే రైతుకు సంబంధించిన ఎద్దు మంగళవారం రాత్రి పడిన వర్షానికి పిడుగు పడి మృతి చెందింది. ఎద్దు విలువ రూ.60వేలు ఉంటుందని, అదును సమయంలో ఎదుదన మృతి చెందడం బాధాకరమని గ్రామస్తులు అంటున్నారు. వ్యవసాయంపై పూర్తిగా ఆధారపడి జీవించే సారయ్యకు ప్రభుత్వం సహకారం అందించాలని స్థానికులు కోరుతున్నారు. దుక్కి దున్నే సమయంలో పిడుగు పడి దుక్కిటి ఎద్దు మృతి చెందడంతో సారయ్య కుటుంబ సభ్యులు బాధాతప్త హృదయంతో విలపిస్తున్నారు. అదేవిధంగా మండలంలోని పసర గ్రామంలోని వైన్ షాప్ సమీపంలో కూడా



తాడిచెట్టుపై పిడుగు పడి మంటలు మండాయి. మంగళవారం అంగడి కావడంతో ఆ ప్రాంతంలో జన సమర్థం అధికంగా ఉండే మంటలు చూసి ప్రజలు బెంబేలెత్తిపోయారు.

## విద్యుత్ స్తంభాలను పక్కకు మార్చాలి

**-మాన్య తండా ప్రజలు**



గోవిందరావుపేట ప్రభాతవార్త: మండలంలోని రాంనగర్ పంచాయతీ మాన్య తండాకు సిసి రహదారి మంజూరి అయింది. గతంలో ఎప్పుడూ వేసిన విద్యుత్తు పోల్స్ ఇప్పుడు రహదారి మధ్యలో వస్తున్నాయి. అట్టి పోల్స్ ను మార్చాలని మాన్య తండా ప్రజలు కోరుతున్నారు. బుధవారం గ్రామానికి చెందిన అజ్మీర సమ్మల్ మాట్లాడుతూ.. విద్యుత్ లైన్ మార్చేందుకు సర్పంచిని అడిగితే నిధులు లేవంటున్నారు. విద్యుత్ అధికారులను అడిగితే స్పందించడం లేదు. విద్యుత్ మీటర్లకు డబ్బులు కడితే మార్చడం సాధ్యమవుతుందని అంటున్నారు. రాక రాక గ్రామానికి సిసి రహదారి మంజూరి అయితే రహదారి మధ్యలో విద్యుత్ పోల్స్ ఉంటే ఎట్లా అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంలో ఉన్నత అధికారులు కానీ ఉన్నత ప్రజాప్రతినిధులు గాని స్పందించి తమకు న్యాయం చేయాలని అంటున్నారు. గ్రామస్తులకు ఏం చేయాలో పాలుపోవడం లేదు. గ్రామంలో సుమారు 30కిపైగా కుటుంబాలు తండాలో నివసిస్తున్నారు. ఎవరైనా పట్టించుకోని సమస్యకు పరిష్కారం చూపించాలని కోరుతున్నారు.

## డీఈఓ కార్యాలయంలో ట్యాబ్‌ల పంపిణీ

ములుగు, జూన్ 21, ప్రభాతవార్త : ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డీఈఓ జి. పాణిని ఆదేశం మేరకు జిల్లాలోని ఉపాధ్యాయులకు 264 ట్యాబ్‌లు అందజేశారు. ప్లానింగ్ కో ఆర్డినేటర్ అర్షం రాజు ఆధ్వర్యంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో



క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి పాల్గొని ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ట్యాబ్‌లను జాగ్రత్తగా విని యోగించుకోవాలని అన్నారు. తగు జాగ్రత్తలతో వాడుకోవాలని తెలిపారు. ప్రతి పాఠశాలకు సంబంధించి ఒక ఈ మెయిల్ ఐడి క్రియేట్ చేసుకోవాలని, చైల్డ్ ఇన్ఫో, తొలిమెట్టు, పరీక్షల గ్రేడుల వివరాలు, మధ్యాహ్న భోజనం తదితర అంశాలకు సంబంధించిన విషయాలను ట్యాబ్‌లో పొందుపరచాలని అన్నారు. ఉపాధ్యాయులు తమ వ్యక్తిగత అవసరాలకు ఎట్టి పరిస్థితిలో వినియోగించకూడదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది కరుణాకర్, భరత్, రమేష్, చిరంజీవి, భాస్కర్ రెడ్డి, బిక్షపతి, గంగాధర్, పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కీమ్‌కు దరఖాస్తులకు ఎంపిక

ఏటూర్‌నాగారం, జూన్ 21, ప్రభాతవార్త: ములుగు మరియు భూపాలపల్లి జిల్లాలలోని గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు 2023 - 24 విద్యా సంవత్సరానికి గాను 3, 5,8వ తరగతులలో ప్రవేశాలకు దరఖాస్తులను ఈనెల 23 న ఉదయం 11 గంటలకు స్థానిక ఐటిడిఏ కార్యాలయం నందు డ్రా నిర్వహించబడు తుందని టిడబ్ల్యూ డిడి పోచం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఒరిజనల్ సర్టిఫికెట్లతో పైన తెలిపిన రోజున హాజరు కావాలని తెలిపారు.

# నేరాలు-దారుణాలు



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ములుగు ఎమ్మెల్యే సీతక్క



వెంకటాపూర్(రామప్ప) ప్రభాతవార్త: వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన నూనె సంతోష్ మరణించగా బుధవారం అంతిమ యాత్రలో పాల్గొని వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి బాగ్ వాన్ రెడ్డి, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బండి శ్రీనివాస్, సీనియర్ నాయకులు మిల్కూరి ఐలయ్య, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిలి రవి, ఎంపీటీసీ జంగిలి శ్రీలత, గ్రామకమిటీ అధ్యక్షులు చేన్నోజు శ్రీనివాస్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి చక్రపు రాజు తదితరులు పాల్గొన్నారు.

## సర్కారుపై నిరసన ధర్నా రాస్తారోకో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్**

తాడ్వాయి ప్రభాతవార్త: గురువారం ఉదయం 11 గంటలకు టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్, ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ సూచనల మేరకు దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై నిరసన తెలియజేస్తూ తాడ్వాయి మండల కేంద్రంలో రాస్తారోకో కార్యక్రమానికి జిల్లా నాయకులు, సహకార సంఘం చైర్మన్, మాజీ చైర్మన్‌లు, పీఏసీఎస్ డైరెక్టర్లు, సర్పంచులు,



ఉపసర్పంచ్‌లు, గ్రామకమిటీ అధ్యక్షులు, మండల సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, సీతక్క అభిమానులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు.

## లెడ్ లైట్స్‌ను పంపిణీ చేసిన కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు



ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త: మండలంలోని ముల్లకట్ట గ్రామ పంచాయతీ పరిధిలోని గుట్టంపేట గ్రామంలో వీధి స్తంభాలకు లైట్స్ లేక చీకట్లో ఉంటున్నారని గ్రామస్తుల ద్వారా అక్కడ కాంగ్రెస్ నాయకులు తెలుసుకుని మండల కాంగ్రెస్ నాయకులకు తెలియజేయడంతో వెంటనే వారికి ఎల్ఈడీ లైట్స్‌ను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిటమల రఘు ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఈసం జనార్దన్, సానప కిరణ్‌తో గ్రామంలో ఉన్న కరెంటు స్తంభాలకు పెట్టించడం జరుగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సీనియర్ నాయకులు ఎండి. ఖలీల్ ఖాన్, మండల అధ్యక్షులు చిటమట రఘు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, బ్లాక్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు, మండల అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, జిల్లా యూత్ కార్యదర్శి ఎండి.గౌస్, మండల మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ జర్పుల అమృత, టౌన్ అధ్యక్షులు ఎండి.సులేమాన్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, మండల సహాయ ముమ్మానేని రమేష్, ఈసం జనార్దన్, నెగరికంటి ముత్తేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయుల స్ఫూర్తితో ఆలయాల అభివృద్ధి

**-ప్రతి మనిషికి ఆధ్యాత్మిక చింతన అవసరం**

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి**

**రేగొండ రూరల్, జూన్ 21, ప్రభాతవార్త**



కాకతీయుల రాజుల స్ఫూర్తితో ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణను అభివృద్ధి చేస్తున్నారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొడవటంచ ఆలయంలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆధ్యాత్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, అదనపు కలెక్టర్ దివాకరలను ఆలయ పూజారులు పూర్ణకుంభం స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ..కాకతీయుల స్ఫూర్తితో ప్రతి గ్రామంలో చెరువుల తవ్వకాలను, చెరువుల పున:నిర్మాణాలను, గుడి, బడులను అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యంగా చేసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. రైతుల అభివృద్ధి కాకుండా ప్రతి రంగంలో ప్రతి కులాన్ని ప్రతి మతాన్ని తేడా లేకుండా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కేసిఆర్ చేస్తున్నాడని అన్నారు. దేవాలయాలు, మసీదులకు, చర్చిలకు అనేక నిధులు కేటాయించిన ఘనత కేసిఆర్‌దే అన్నారు. తెలంగాణలో యాదాద్రి దేవాలయాన్ని అనేక హంగులతో అభివృద్ధి చేశామని అన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని దేవాలయాలకు ఈతొమ్మిదేండ్ల కాలంలో వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించి అభివృద్ధి చేశామన్నారు. ధూపదీప నైవేద్యం కింద రాష్ట్రంలోని అనేక దేవాలయాలను కేటాయించి పూజారులకు ఆర్థికంగా అభివృద్ధి చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదే అని తెలిపారు. అనంతరం ధూపదీప నైవేద్యం కింద ఎంపికైన దేవాలయాల పూజారులకు పత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, వివిధ మండలాల ఎంపిపిలు, జడ్పీటీసీలు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## యోగాసానలతో ప్రశాంతత

**-ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్**

**-కాటారంలో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు**



**కాటారం, జూన్ 21, ప్రభాతవార్త**

యోగాసానలతో శరీరం, మనస్సు తేలికతో పాటు ప్రశాంతంగా ఉంటుందని కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని కాటారం మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు మండల పరిషత్ సిబ్బంది విద్యానంద్, ఉపాధి ఏపిఓ నేరడ వెంకన్న, ఉపాధి ఆపరేటర్ మునిమంద బాలయ్య, పంచాయతీ కార్యదర్శులు షఫీర్ ఖాన్, వేణు, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎస్సీసెల్ మండల అధ్యక్షునిగా అజయ్

**రేగొండ రూరల్, జూన్ 21, ప్రభాతవార్త**



రేగొండ మండలకేంద్రానికి చెందిన వారణాసి అజయ్ బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షునిగా నియమితులయ్యారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు వారణాసి అజయ్‌నీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షునిగా నియమించినట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. తన మీద నమ్మకంతో ఎస్సీ సెల్ మండల అధ్యక్షునిగా నియమించినందుకు వారణాసి అజయ్‌ను గండ్ర దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తన నియామకానికి సహకరించిన ప్రజాప్రతి నిధులకు, బిఆర్ఎస్ జిల్లా, మండల నాయకులకు, యూత్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## మహిళా కాంగ్రెస్ గ్రామ అధ్యక్షురాలుగా పూలమ్మ

**కాటారం, జూన్ 21, ప్రభాతవార్త**



మండలంలోని బయ్యారం గ్రామంలో మహిళా కాంగ్రెస్ గ్రామ కమిటీని బుధవారం నియిమించినట్లు మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి బుధవారం ప్రకటనలో తెలిపారు. గ్రామ కమిటీ అధ్యక్షురాలుగా ఇనుగాల పూలమ్మ, ఉపాధ్యక్షురాలుగా చిర్ర శ్రీలత, ప్రధాన కార్యదర్శి బొల్లి సమ్మక్క, కోశాధికారి చిర్ర స్వప్న, కార్యదర్శిగా కనకం రాజమణి, అధికార ప్రతినిధిగా ఇనుగాల శిరీషలను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈకమిటీ సమావేశంలో సర్పంచ్ బాంపెల్లి సంధ్య సురేందర్, మండల యూత్ నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షుడు జాగిరీ రాజబాపు, మేడిపల్లి కిరణ్, మాజీ కమిటీ అధ్యక్షులు ఐలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి..

**-బిజేపి రాష్ట్ర నాయకులు**

**చంద్రుపట్ల సునీల్ రెడ్డి**

**కాటారం, జూన్ 21, ప్రభాతవార్త**



గ్రామ దేవతల చల్లని చూపుతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి కోరుకున్నట్లు ప్రకటించారు. కాటారం మండలంలోని ఒడిపిలవంచ గ్రామంలో ఊరు కొలుపు కార్యక్రమాన్ని సునీల్ రెడ్డి బుధవారం స్థానిక నాయకులతో హాజరై గ్రామ దేవతలను దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ భూలక్ష్మి, శ్రీలక్ష్మి సహిత గ్రామశిల(బొడ్రాయి) విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఈసందర్భంగా సునీల్ రెడ్డి విరాళాన్ని అందజేశారు. ఈమేరకు కమిటీ సభ్యులు సునీల్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, గ్రా దేవతల చల్లని చూపుతో పాడి పంటలు సమృద్ధిగా పండి సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో బిజేపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి సకినారం శ్రీహరి, మండల కార్యదర్శి వేముల రమేష్, సీనీయర్ నాయకులు వేముల లింగయ్య, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కోలుగురి రవీందర్, బొంతల రవీందర్, వెంకటయ్య, కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతోనే పరిపూర్ణ ఆరోగ్యం సాధ్యం

**కాటారం, జూన్ 21, ప్రభాతవార్త**



యోగాతోనే పరిపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, ఎంపిటీసీ తోట జనార్ధన్, కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ అన్నారు. అంతర్జాతీయ యోగదినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని గారెపల్లి అటవీ శివారులో ఉపాధి కూలీలతో కలిసి యోగాసాలను నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..నిత్యం యోగ చేయడం వల్ల మనిషి మానసిక శారీరక ఒత్తిడి నుంచి ఉపశమనం లభిస్తుందని అన్నారు. అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నవారు సమస్యల పరిష్కారం కోసం యోగ ఉపయోగ పడుతుందని అన్నారు. ఈకార్య్రమంలో వారితో పాటు ఉపాధి హామీ ఏపిఓ నేరడ వెంకటన్న, కాటారం పంచాయతీ కార్యదర్శి షఫీర్ ఖాన్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజమణి, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## మల్హర్‌లో ఘనంగా జయశంకర్ సార్ వర్ధంతి

**మల్హర్‌రావు, జూన్ 21, ప్రభాతవార్త**



మండలకేంద్రమైన తాడిచర్లలో నేషనల్ హ్యూమాన్ రైట్ కౌన్సిల్(ఎన్‌హెచ్‌ఆర్సీ) మండల కమిటీ అధ్యక్షుడు చింతల కుమార్ ఆయదవ్, ఎన్‌హెచ్‌ఆర్సీ జిల్లా ఉపాధ్యక్షుడు ముడితనపెల్లి ప్రభాకర్ ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ప్రొ. జయశంకర్ సార్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం కోసం అనునిత్యం పరితపించి తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటి మలిధవ ఉద్యమానికి సిద్ధాంత కర్తగా నిలిచిన గొప్ప మహనీయులు ఆచార్య జయశంకర్ అని కొనియాడారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జంబోజు రవీందర్, ఉపాధ్యక్షులు బండి సుధాకర్‌తో పాటు సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మవార్ల దీవెనలతో సుఖ సంతోషాలతో ఉండాలి

**-మాజీ ఎమ్మెల్యే, జడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్**

**కాటారం, జూన్ 21, ప్రభాతవార్త**



అమ్మవార్ల దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్, మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పుట్ట మధు కోరారు. కాటారం మండలంలోని ఒడిపిలవంచ గ్రామంలో బుధవారం ఊరుకొలుపు కార్యక్రమాన్ని నిర్వహించగా పుట్ట మధు స్థానిక నాయకులతో హాజరై అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట జనార్ధన్, బిఆర్ఎస్ నాయకులు నరివెద్ది శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

**మల్హర్‌రావు, జూన్ 21, ప్రభాతవార్త**



అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండలకేంద్రమైన తాడిచర్లలోని గిరిజన సంక్షేమ వసతి గృహ ఆవరణలో యోగ దినోత్వసాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..యోగ అనేది పదం సంస్కృతం నుండి వచ్చిన పదమన్నారు. శరీరం, మనస్సును ఏకం చేయడం అని అరధం అని అన్నారు. భారత దేశంలో ఉధ్భశించిన యోగా ప్రపంచ వ్యాప్తంగా ఆచరించబడుతోందన్నారు. ఈకార్యక్రమంలో మంథని నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు, ఎన్‌హెచ్‌ఆర్సీ జిల్లా ఉపాధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్, కోటగిరి శివ, రాగం సతీష్, గంగాధారి సమ్మయ్య, వైశ్య సంఘం నాయకులు కుక్కడపు వెంకటేశ్వర్లు, బెజగం సతీష్, చల్లా మోహన్, రాగం విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న చీఫ్‌విప్



- దాస్యం వినయ్‌భాస్కర్

ప్రభాతవార్త- హన్మకొండ:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని నేడు ఆధ్యాత్మిక దినోత్సవాల వేడుకలు వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఈ సందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషదాయకమని తెలంగాణ రాక ముందు ఇలాంటి కార్యక్రమాలు మనం ఎన్నడూ కూడా నిర్వహించుకోలేదని గత ప్రభుత్వాలు దేవాలయాల్లో దూపదీపాలకు నిధులు ఇవ్వడం చాలా తక్కువని ముఖ్యమంత్రి రాగానే యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని కొన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారన్నారు. వరంగల్లోని భద్రకాళి అమ్మవారి ఆలయ మాడవీధుల నిర్మాణం పనులు త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. గతంలో ఎననడూ జరని అభివృద్ధి పనులు తెలంగాణ రాష్ట్రం సిద్దించిన తర్వాత అభివృద్ధి పనులు వరుగులు పెడుతున్నాయన్నారు. యాదాద్రి మరో తిరుపతిలాగా అవుతుందని మనం కలలో కూడా ఊహించలేదని దీనికి కారణం మన నిత్యకృషివలుడు అభివృద్ధి ప్రధాత ముఖ్యమంత్రి కేసిఆర్ అని అన్నారు. చిన్న చిన్న గ్రామాల్లో ఉన్నటువంటి దేవాలయాల్లో కూడా నిత్యం దూపదీపాలు వెలగాలని ప్రతి దేవాలయానికి నిధులన్ని ఇచ్చిన గొప్ప వ్యక్తి ముఖ్యమంత్రి అని అన్నారు. దీనితో పాటుగా బ్రాహ్మణులకు ఎవ్వరు కూడా ఊహించలేదని అన్నారు. హిందువులకు బతుకమ్మలకు చీరల పంపిణీ, క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలు, ముస్లిం సోదరులకు రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు, కార్యక్రమాలు నిర్వహించడ జరిగింది. ప్రతి ఒక్క మతాన్ని బలోపేతం చేయడంలో కేసిఆర్ ముందున్నాడని అన్నారు.






## తెలంగాణ సిద్దాంతకర్త జయశంకర్ సేవలు మరువలేనివి: చీఫ్‌విప్

ప్రభాతవార్త- హన్మకొండ

తెలంగాణ సిద్దాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ సమాజానికి అందించిన ఎనలేని సేవలను మరువలేమని ప్రభుత్వ చీఫ్‌విప్, పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర అవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత ఉద్యమ శిఖరం తెలంగాణ సిద్దాంతకర్త ఉద్యమ స్ఫూర్తి ప్రధాత ఆచార్య జయశంకర్ వర్ధంతి సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ ఉద్యానవనంలోని జయశంకర్‌గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సిరికొండ మధుసుదన చారి తదితరులు పాల్గొన్నారు.

**జయశంకర్ పార్కులో....**

బుధవారం జయశంకర్ పార్కులు శాసనమండలి డిప్యూటి చైర్మన్ బండ ప్రకాష్, జడ్పి చైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్‌లు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జీవిత కాలమంతా తెలంగాణ కోసం విరామం ఎరుగకుండా కృషి చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్రం కావాలని, ఏపీ ఉమ్మడి రాష్ట్రంలో తన గొంతుకను వినిపించిన యోధుడని ప్రశంసించారు. ఆయన చూపిన బాట గొప్పలన్నారు. ప్రొఫెసర్ జయశంకర్‌సారు ప్రతిపాధించిన తెలంగాణ సిద్దాంతం యావత్ ప్రపంచానికి కదిలించిందన్నారు. ఆచార్యుడిగా, మేదావిగా, రచయితా, వక్తగా, సిద్దాంతకర్తగా జయశంకర్ సారు నుంచి నేర్చుకోవాల్సింది ఎంతో ఉందన్నారు.



## పిడిసిల్లకు ఉత్తమ అవార్డు

మొగుళ్లపల్లి, జూన్ 21, ప్రభాతవార్త

మండలంలోని పిడిసిల్లా గ్రామ పంచాయతీకి ఉత్తమ హరిత అవార్డ్ అందుకుంది. మంగళవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భానతిలో జరిగిన అటవి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ హరితోత్సవ కార్యక్రమంలో అటవీశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, హోం మంత్రి మహమ్మద్ అలీ చేతుల మీదుగా సర్పంచ్ నైనకంటి ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి శ్రీకాంత్ ఉత్తమ హరిత గ్రామ పంచాయతీ అవార్డు, సేవా పత్రం అందుకున్నారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం హరిత తెలంగాణగా మార్చడానికి ఎంతగానో కృషి చేస్తుందని, నేడు గ్రామాల్లో పల్లె ప్రకృతి వనం లాంటి బృహత్తర కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టిందన్నారు. అవార్డు అందజేసిన ప్రభుత్వానికి, జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులు తొందరపడొద్దు : ఏఓ మహేష్

మల్హర్‌రావు, జూన్ 21, ప్రభాతవార్త



తొలకరి రాలేదని రైతులు తొందరపడొద్దని మండల వ్యవసాయ అధికారి మహేష్ రైతులకు సూచించారు. ఈసందర్భంగా ఏఓ మాట్లాడారు. ఈ సంవత్సరం వానకాలంలో సాధారణ వర్షపాతము నమోదు ఇంకా నమోదు కాలేదని కాబట్టి రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. వివిధ పంటలను విత్తుకోవడానికి సమయం దాటిపో లేదన్నారు. వరి ధీర్ఘ, మధ్య కాలిక రకాలు సాగు చేయ్యాలనుకున్న రైతులు బోరు బావుల కింత నార్లు పోసుకోవచ్చన్నారు. స్వల్పకాలిక రకాల సాగుకు ఇంకా అనుకూల సమయం ఉందని, నేరుగా విత్తు పద్ధతులపై(దమ్ముచేసి దమ్ము చేయకుండా)రైతాంగం ఇంకా వర్షం నమోదు అయ్యే వరకు వేచి చూడాలన్నారు. ప్రతి జూలై 20వ తేది వరకు విత్తుకోవచ్చాన్నారు. తేలికనేలల్లో 50-60మి.మీ, బరువు నేల్లో 60-75మి.మీ వర్షపాతము నమోదుఅయిన తరువాత మాత్రమే పత్తిని విత్తుకోవాలన్నారు.

# ఇంటింటికీ బిజెపి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

ప్రభాతవార్త- హన్మకొండ:



మోడి 9 సంవత్సరాల పాలనలోని అభివృద్ధిని ప్రతి ఇంటికి చేరవేయాలని నేటి నుండి ఇంటింటి బిజెపి కార్యక్రమం ప్రారంభించాలని పార్టీ నేతలకు, కార్యకర్తలకు బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి రావు పద్మ పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ 9 సంవత్సరాల పాలనలో చేసిన అభివృద్ధి, పేద, బడుగు బలహీన వర్గాల కొరకు ప్రవేశపెట్టిన పథకాలను ఇంటింటికి బిజెపి కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ యొక్క కార్యక్రమంలో జిల్లాకి చెందిన బూత్ స్థాయి కార్యకర్తలు ఆపై స్థాయి నాయకులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ నెల 22న బిజెపి చేపట్టిన ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం 9 ఏండ్ల పాలనలో చేసినటువంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ అన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు హనుమకొండ జిల్లా పరిధిలో చేపట్టబోయే ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో ప్రతి ఒక్క కార్యకర్త మొదలుకొని బూత్, మండల/డివిజన్ జిల్లా స్థాయి నాయకులు కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం ప్రభుత్వం ఇస్తున్నటువంటి నిధులు సంక్షేమ పథకాల గురించి తెలియజేసి రానున్న ఎన్నికలలో అఖండ మెజార్టీతో బిజెపి పార్టీని గెలిపించి అధికారంలోకి తీసుకురావాలి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమం జిల్లాలో ప్రజదంగా విజయవంతం రావుపద్మ ఒక ప్రకటనలో కోరారు.

## మండల రైతు సమితి కన్వీనర్‌గా రవీందర్ రావు




చిట్యాల, జూన్ 21, ప్రభాతవార్త

రైతు సమితి మండల కో-ఆర్డినేటర్‌గా మండలంలోని చింతకుంట రామయ్యపల్లి గ్రామానికి చెందిన మడికొండ రవీందర్ రావును నియిమించినట్లు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, జిల్లా కో-ఆర్డినేటర్ హింగే మహేందర్‌లు తెలిపారు. రవీందర్ రావు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన పోరాటంలో తనదైన శైలిలో ఉద్యమానికి ఊతమిచ్చారని, అనంతరం పార్టీ పటిష్టత కోసం కృషి చేసినట్లు తెలిపారు. గతంలో ఇక్కడ మండల కో-ఆర్డినేటర్‌గా పని చేసిన నల్ల సమ్మిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన మృతితో ఖాళీ అయిన రైతు సమితి మండల కో-ఆర్డినేటర్ ఎన్నిక అనివార్యమైంది. ఈమేరకు రవీందర్ రావు సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం ఆయనను రైతు సమితి మండల కో-ఆర్డినేటర్‌గా నియిమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి కృషి చేసిన ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డికి, జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతికి, ఎంపిపి దావు వినోద-వీరారెడ్డికి, జడ్పీటీసీ గొర్రె సాగర్, మండల పార్టీ అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య, ప్రధాన కార్యదర్శులు మన్యం శ్రీనివాస రావు, ఏరుకొండ రాజేందర్, మెరుగు సంపత్, పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎరుకొండ గణపతి, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కామిడీ రత్నాకర్ రెడ్డి, ఎంపిటీసీల ఫోరం మండల అధ్యక్షుడు జంబుల తిరుపతి, పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు ఈ సందర్భంగా రవీందర్‌రావు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

మొగుళ్లపల్లి, జూన్ 21, ప్రభాతవార్త



మండలంలోని మొట్లపల్లి ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్‌సిసి అధికారి గుండెల్లి రాజయ్య మాట్లాడుతూ..పదవ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ అజయ్ నందన్ కందూరి వరంగల్ వారి ఆదేశాల మేరకు పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. యోగా ఆధ్యాత్మిక వికాసానికి ఎంతగానో తోడ్పడుతుందని, సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, జీవన ప్రమాణాలు మెరుగవుతాయని తెలియజేశారు. మనసును, శరీరాన్ని, ఆత్మను ఐక్యము చేయడమే యోగ అంటారన్నారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలలోని యోగ, వ్యాయామం మిళితమై ఉన్నదని తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.నరసింహ స్వామి, సీనియర్ ఉపాధ్యాయులు కే.సదానందం, కంప్యూటర్ ఆపరేటర్ వేణు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఎన్‌సిసి క్యాడేట్స్ విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జయశంకర్ సర్ 12వ వర్ధంతి వేడుకలు

**- పాల్గొన్న ఎమ్మెల్యే**



**నర్సంపేట, జూన్ 21, ప్రభాతవార్త**

తెలంగాణ సిద్ధాంత కర్త,ప్రొఫెసర్ శ్రీ.కొత్తపల్లి జయశంకర్ సర్ 12వ వర్ధంతి సందర్భంగా బుధవారం నర్సంపేట క్యాంపు కార్యాలయం నందు వారి చిత్రపటానికి పూలమాల వేసి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని కృషి చేసిన మహనీయుడన్నారు. ఆయన తెలంగాణ సామాజానికి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ భాధ్యులు, పార్టీ ముఖ్య నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో..**

తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫేసర్ జయశంకర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్ అన్నారు. మండలంలోని గిర్నిబావి జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ప్రొఫేసర్ జయశంకర్ 12వ వర్ధంతి సందర్భంగా ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఆయన మాట్లాడుతూ జయశంకర్‌సార్ తెలంగాణ సిద్ధాంత కర్త తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిసలు కృషి చేభాడన్నారు. తన జీవితాంతం తెలంగాణ ఉద్యమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం నిరంతరం కృసి చేశాడన్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, రాజు, సుకుమార్, సోమారాణి, సురేష్, కోటి, కిరణ్, బషీర్, రమేష్, కరుణాకర్, బిక్షపతి, సతీష్, సునిత, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో..**

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు చెన్నారావుపేటలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బానోతు పత్తినాయక్, వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, జడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, జున్నుతుల రాంరెడ్డి, కందకట్ల సాంబయ్య, సాదు నర్సింగరావు, గట్ల కృష్ణయ్య, ఎడ్ల మల్లయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో..**

తెలంగాణ రాష్ట్రం కోసం అనునిత్యం పరితపించి తెంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని వెలుగెత్తి చాటి మలిదశ ఉద్యమానికి సిద్ధాంత కర్తగా నిలిచిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, దేవనబోయిన వీరభద్రం, కందిక మాణిక్యం, కొణిజేటి బిక్షపతి, పొడిశెట్టి సత్యం, రావుల భాస్కర్‌రెడ్డి, మహమ్మద్ హమీద్, వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య, జవాజీ మాణిక్యం, మహమ్మద్ అమీర్, వనం యాకాంతం, బొడ్డుపల్లి రాజు, మాదారపు శ్రీనివాస్, మార్క వెంకటేష్, గంద్రకోటి నరేందర్, కనుకుర్తి శ్రీనివాస్, కొమ్ము రాజు, తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో..**

తెలంగాణ జాతిపిత, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫేసర్ జయశంకర్‌సార్ 12వ వర్ధంతి కార్యక్రమం మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని గ్రంధాలయంలో తహసీల్దార్ దూలం మంజుల జయశంకర్‌సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పిచారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఎంపిడివో విజయ్‌కుమార్, సార్‌కు ఘనంగా నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు

# యువత రాజీవ్ గాంధీ యూత్ క్విజ్ కాంపిటీషన్లో పాల్గొనాలి



**నర్సంపేట, జూన్ 21, ప్రభాతవార్త**

దశాబ్ది ఉత్సవాల పేరుతో విద్యార్థులను,యువతను బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పుదారి ఇస్తుందని టీపీసీసీ ప్రదాన కార్యదర్శి గీసుగొండ ఎంపీపీ భీమగోని సౌజన్య గౌడ్ అన్నారు.నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి కుమార్ అధ్యక్షతన ఏఆర్పటు చేసిన రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సంపేట రాజీవ్ గాంధీ యూత్ కింవజ్ కాంపిటీషన్ కో ఆర్డినేటర్ భీమగోని సౌజన్యగౌడ్ పాల్గొని మాట్లాడుతూ యువతకు నిరుద్యోగ బృతి,విద్యార్థులకు ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకుండా కేవలం దశాబ్ది ఉత్సవాలతో యువతను విద్యార్థులను ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తుందని అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులకు,యువ నాయకులకు,విద్యార్థి సంఘం నాయకులకు మరియు కాలేజీ విద్యార్థులతో మమేకమై ఈ యొక్క కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు.రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్లో 16 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల వయసు గల విద్యార్థులు, యువత పాల్గొని ఆన్లైన్ ద్వారా కిజ్ కాంపిటీషన్లలో గెలుపొందిన వారికి ఉన్నతమైన బహుమతులు నియోజకవర్గాల వారిగా అందజేయబడుతాయని యువత అధిక సంఖ్యలో పాల్గొఆలని కోరారు. ఈ సందర్భంగా ఆన్లైన్ నెంబర్ 7661899899 ఫోన్ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతయ్య, మాజీ వార్డు మెంబర్ ములకల సాంబయ్య, గాజుల రమేష్, కిసాన్‌సెల్ నాయకులు ఎడ్ల ప్రతాప్‌రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు వేముల సారంగంగౌడ్, కొలువుల వెంకటేశ్వర్లు, రాజేశ్వరరావు, కొంకీస మదన్‌కుమార్, నియోగకవర్గ యూత్ కన్వీనర్ తుమ్మలపెల్లి సందీప్, కార్యదర్శులు నాంపెల్లి వెంకటేశ్వర్లుగౌడ్, ఎంపి వంశీ, చిప్ప నాగ, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడికి పరామర్శ



**చెన్నారావుపేట, జూన్ 21, ప్రభాతవార్త**

తెలంగాణ ఉద్యమకారున్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం పరామర్శించారు. మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామ శివారు మాధవనగర్ కాలనికి చెందిన తెలంగాణ ఉద్యమకారుల టేకుల స్వామి అనారోగ్యంతో బాదపడుతుండగా ఈ మేరకు జడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి రఫి ఆధ్వర్యంలో కాలనికి చేరుకొని ఉద్యమకారుడిని పరామర్శించారు. ఆయన యొక్క ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడించారు. ఎలాంటి ఆందోళన చెందవద్దని మెరుగైన చికిత్స అందేలా చూస్తామన్నారు. ఎమ్మెల్యే హామి ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. పరామర్శించిన వారిలో ఆ పార్టీ నాయకులు సాదు నర్సింగరావు, నూకల ముత్తయ్య, అరుణ్‌కుమార్, నర్మెట్ట యాదగిరి, ఎడ్ల మల్లయ్య, కడగండ్ల యాకయ్య, వీరస్వామి, తదితరులు ఉన్నారు.

## ఉత్తమ శాశ్వత దాత అవార్డును అందుకున్న శ్రీనాథ్‌గుప్తా



**నల్లబెల్లి, జూన్ 21, ప్రభాతవార్త**

నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ ప్రైమరీ, హైస్కూల్‌లకు శాశ్వత దాతగా సేవలందించడంతో దీనిని గుర్తించిన సంబంధిత విద్యాశాఖాధికారులు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఎంపిక చేయడంతో జిల్లా కలెక్టర్ ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జిల్లా విద్యాధికారి చేతుల మీదుగా శ్రీనివాస్‌కు అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖ అధికారులు మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత అందించడంతో పాటు అనేక ప్రోత్సాహాలను అందిస్తున్న గంగిశెట్టి శ్రీనివాస్‌గుప్తా అభినందనీయుడని ఇలా ప్రతి వ్యక్తి తోటి వారి పట్ల సేవాబావాన్ని పెంపొందించుకోవాలని గుర్తు చేశారు. శ్రీనివాస్ గుప్తా అవార్డు అందుకోవడంతో మండల ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.




## విజ్‌డమ్ హైస్కూల్‌లో ఘనంగా జరిగిన యోగా దినోత్సవ వేడుకలు




**నర్సంపేట, జూన్ 21, ప్రభాతవార్త**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విజ్‌డమ్ హైస్కూల్‌లో 10 (టీ) బెటాలియన్,వరంగల్ వారి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా యోగా ట్రైనర్ సదానందం గురూజీ పాల్గొని పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు నిత్య జీవితంలో యోగా వలన లాభాలు సవివరంగా వివరించారు.శారీరక రుగ్మతలు,మానసిక బాధల నుండి విముక్తి పొందడానికి క్యాన్సర్ మరియు షుగర్ వ్యాధుల నుండి దూరం కావడానికి యోగ ఎంతగానో ఉపయోగపడుతుందని,దీనికోసం కావలసిన యోగాసనాలు మనమందరం నేర్చుకోవాల్సిన అవసరం ఉందని యోగా గురు తెలిపారు.పూర్వకాలంలో మునులు తమ యోగా శక్తి ద్వారా శక్తులను పొంది,శవాసనంలాంటి మహోన్నత ఆసనాలను వేసే వారని ఇది కేవలం యోగా ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని పాఠశాల డైరెక్టర్ జావేద్ తెలిపారు.ఎన్సిసి 10(టి) బెటాలియన్,వరంగల్ విజ్‌డమ్ హైస్కూల్ క్యాడెట్స్ ప్రదర్శించిన ఆసనాలు,యోగా చిత్రపటం–ఆసనాలు పలువురిని ఆకర్షించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జహంగీర్, డైరెక్టర్ జావేద్, వైస్ ప్రిన్సిపల్ ప్రకాష్, స్వయంకృషి స్వచ్ఛంద సేవా సంస్థ కో ఆర్డినేటర్ బెజ్జంకి ప్రభాకర్, థర్డ్ ఆఫీసర్ ఏ ఎన్ ఓ ప్రశాంత్ కుమార్, వీరభద్రయ్య రాము, ఇలియాస్, శివరాజ్, కుమారస్వామి, రవీందర్, రియాజ్, రాజేష్, జాఫర్, సుకన్య, అరుణ, సునీత, కీర్తన, సుహాసిని, శిరీష లతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆధ్యాత్మిక దినోత్సవం



**నర్సంపేట, జూన్ 21, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దిన్సోవాలలో భాగంగా బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా నర్సంపేట పట్టణంలోని పలు ఆలయాల్లో,చర్చిలలో ప్రత్యేక పూజలు,ప్రార్ధనలు గౌరవ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసుకొని,వేద పండితులకు,దైవజనులకు ఎమ్మెల్యే శాలువాలను కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కమిషనర్, పట్టణ పార్టీ అధ్యక్షులు, ఓడీసీఎంఎస్ చైర్మన్, కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్ బాధ్యులు, వేద పండితులు, దైవజనులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ప్రశాంతత



**దుగ్గొండి, జూన్ 21, ప్రభాతవార్త**

యోగాతో మానసిక ఉల్లాసం, ఏకాగ్రత పెరుగుతుందని ఎంపిడివో కృష్ణప్రసాద్ అన్నారు. మండలంలోని లక్ష్మిపురి గ్రామంలో దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా యోగా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాతో మానసిక ఉల్లాసం పెంపొందిస్తుందన్నారు. మానసిక ప్రశాంతత వస్తుందన్నారు. కాగా మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యార్థులు యోగా దినోత్సవం సందర్భంగా యోగా చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శ్రీధర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులు సంతోష్, ఆనందకుమార్, కొండాయిల్‌రెడ్డి, కవిత పాల్గొన్నారు.

# కలెక్టర్‌కు ఘనంగా స్వాగతం పలికిన పూజారులు



మంగపేట జూన్21, ప్రభాతవార్త

మంగపేట మండలంలోని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనర్సింహా స్వామిని బుధవారం జిల్లా కలెక్టర్ కృష్ణ ఆధిత్య దర్శించు కున్నారు. తెలంగాణా రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో బాగంగా దేవాదయ ధర్మాదయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఆధ్యాత్మిక ధినోత్సవం సందర్బంగా జిల్లాలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు మంగపేట మండలంలోని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనర్సింహా స్వామిని కలెక్టర్ కృష్ణ ఆధిత్య సందర్శించారు వేద పండితులు ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్‌కు మేళతాళాలతో వేదమంత్రోచ్చరణతో ఆలయంలో ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈసందర్బంగా జిల్లా కలెక్టర్ కృష్ణ ఆధిత్య మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో ఉన్న ఈదేవస్థానం చాలా అద్భుతమైన పుణ్యక్షేత్రమని అన్నారు. జిల్లాకు సీనియర్ ప్రభుత్వ అధికారులు వచ్చినప్పుడు మేడారం, రామప్ప, లక్నవరంతో పాటు మల్లూరు దేవస్థానంను కూడా సందర్శించాలని తెలుపు తున్నారని ఆయన అన్నారు. దేవాలయంకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా దేవస్థానంలో రేలింగ్ మెట్లపై రేకులు రూపాయలు 80లక్షలు కర్చు చేసి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దూపదీప నైవైద్యం కొరకు అర్చకులకు 6వేల నుండి 10వేలకు పెంచడం జరిగిందన్నారు. అందులో బాగంగా దూపదీప నైవేధ్యం క్రింద జిల్లాలోని 13మంది అర్చకులకు కొత్తగా మంజూరు ఉత్తర్వులను అందజేశారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి తుల రవి, దేవాలయ చైర్మెన్ ముకుంధం, ఇఓ సత్యానారాయణ, మేడారం ఇఓ రాజేందర్ ట్రైబల్ వెల్ఫేర్ ఇఈ హేమలత, ఎంపీడిఓ శ్రీధర్ వేద పండితులు, ఆలయ అర్చకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

# అందరి ఆత్మ బంధువుకు జగదీశన్నకు అభిమానుల అశ్రునివాళి

**మల్లంపల్లిలో కుసుమ జగదీశన్న సంతాప సభ**

**రూ.10 లక్షలు ఎమ్మెల్సీ పోచారం ఆర్థిక సహాయం**

**రూ.32 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించిన జడ్పీ చైర్మన్‌లు**

**మల్లంపల్లి మండలానికి కుసుమ జగదీశన్న పేరు పెడతాం**

**పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దయకర్ రావు**

**జగదీశన్న కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది**

**స్త్రీ శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్**

**జగదీశ్వర్ కుటుంబం, పిల్లల చదవుల పూర్తి బాధ్యత నాదే**

**ఎమ్మెల్సీ, రైతు బందు సమితి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి**

ములుగు, జూన్ 21, ప్రభాతవార్త : ములుగు మండలం మల్లంపల్లి గ్రామంలో జన హృదయ నేత ములుగు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, జడ్పీ చైర్మన్ కీ.శే. కుసుమ జగదీశ్వర్ సంతాప సభ అభిమానులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల కన్నీటితో బాధ తప్త హృదయాల మధ్య బుధవారం జరిగింది. దశదిన కర్మ రోజున ఏర్పాటు చేసిన సంతాప సభలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, శాసన మండలి డిప్యూటి చైర్మన్ బండ ప్రకాశ్, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ మాలోతు కవిత, శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి, శంకర్ నాయక్, రెడ్కో చైర్మన్ ఏరువ సతీష్ రెడ్డి లతో పాటు పలువురు పార్టీ శ్రేణులు హాజరై ఆయన చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. జగదీశన్న కుటుంబానికి ఎమ్మెల్సీ పోచారం శ్రీనివాస్ రెడ్డి రూ. 10 లక్షలు, రాష్ట్రంలోని 32 మంది జడ్పీ చైర్మన్‌లు రూ. 32 లక్షలు ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జడ్పీ చైర్మన్ జగదీశ్వర్ మరణం చాలా బాధాకరమని, బిఆర్ఎస్ పార్టీకి, ములుగు జిల్లా ప్రజలకు తీరని లోటని ఆవేదన చెందారు. సిఎం కేసిఆర్, వర్కింగ్ ప్రసిడెంట్ జగదీశ్వరన్న కుటుంబానికి అండగా ఉంటారని, పిల్లల చదువు కోసం తాము పూర్తి బాధ్యత తీసుకుంటామని తెలిపారు. కేసిఆర్ వెంట నడిచిన ఉద్యమ నేతను కోల్పోవడం బాధాకరమని వారు అన్నారు. ఆయన తండ్రి సర్పంచ్ అయినప్పటి నుండి నేటి వరకు రాజకీయాల్లో ఉన్న కుటంబమని, ప్రజల కోసం పనిచేసిన నిస్వార్థపరుడని వారు పేర్కొన్నారు. మల్లంపల్లి చేయడం కోసం ఆయన ఎన్నో సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చారని, మల్లంపల్లిని మండలంగా ప్రకటించి జగదీశ్వరన్న పేరుపెడతామని వారు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించి ములుగు నియోజవర్గంలో గులాబీ జెండాను ఎగురవేస్తామని, అప్పుడే ఆయన ఆత్మకు శాంతి చేకూరుతుందని వారన్నారు. కాగా మొదటి రోజు నుండి నేటి వరకు అన్ని కార్యక్రమాలు నర సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పర్యవేక్షణలో జరిగాయి. ఈ కార్యక్రమంలో విజయ డైరీ చైర్మన్ సోమ భరత్, మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, జడ్పీ చైర్మన్‌లు బడే నాగజ్యోతి, అంగోతు బిందు, సంపత్, సుధీర్, గండ్ర జ్యోతి, ములుగు గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు పల్ల బుచ్చయ్య, జడ్పీటీసీలు, ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు సంతాప సభపాల్గొన్నారు.

# ఐటిడిప ఎదుట రైతుల ధర్నా



ఏటూర్‌నాగారం, జూన్ 21, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఆకులవారి ఘన్‌పూర్ శివారులోని వ్యవసాయ భూములకు రక్షణ కల్పించాలంటూ గిరిజన, గిరిజనేతరుల మధ్య వివిదాలు సృష్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలంటూ రైతులు బుధవారం ఐటిడీఏ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఏవో దామోదర్‌స్వామికి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తాము గత 45 సంవత్సరాల నుండి వ్యవసాయం చేస్తూ జీవనం గడపుతున్నామని, కొంత మంది వ్యక్తులు బడే సులోచన, బొల్లెం సారయ్య, బండ గణేష్, లింగాల చంద్రమణి, సోయం మురళీ, కుడుమల సంపత్ మరియు 150 మంది తమ వ్యవసాయ భూములలో గుడిసెలు వేసేందుకు ప్రయత్నం చేశారని, గిరిజన, గిరిజ నేతరుల మధ్య వివాదాలు సృష్టిస్తున్నారని, వీరిలో కొందరు ఐటిడిఏ పరిధిలో ఉద్యోగాలు చేస్తూ విబేధాలు సృష్టిస్తూన్నారని, ఇట్టి వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు కొమరయ్య, శంకరాచారి, సాదానందం, రాము,కృష్ణ, సమ్మయ్య, కుమ్మరి సత్యమ్మ, రంగయ్య, సూరయ్య, దుర్గ రాజు, సావిత్రి తదితరులు ధర్నాపాల్గొని వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాకు కాంగ్రెస్, సీపిఐ నాయకులు సంఘీభావం తెలియజేశారు.




## మందక్రిష్ణ మాదిగ సభకు హాజరు కావాలి

**రాజ్యాధికారమే ధ్యేయంగా పని చేయాలి**



మంగపేట జూన్21, ప్రభాతవార్త

ఏటూర్‌నాగారం మండలంలో చెల్పాక, మంగపేట మండలంలో కమలాపురం, గ్రామాల్లో ఎస్సీ వర్గీకరణ సాధించుకునే కార్యాచరణలో బాగంగా దేశ ప్రజలకు మహాజన సోషలిస్ట్ రాజ్యాధికార ఎజెండాలో మహా జనులు మరియు ముఖ్యంగా మాదిగ ఉప కులాల ప్రజలు పెద్ద ఎత్తున ఏటూర్‌నాగారం వైజంక్షన్ బిఆర్ ఫంక్షన్ హాల్‌లో ఎంఆర్‌పీఎస్-ఎంఎస్‌పీ ములుగు జిల్లా మహా సభకు తరలిరావాలని మాదిగ దండోరా జాతీయ నాయకులు నెమలి నర్సయ్య బుధవారం పిలుపు నిచ్చారు.

మాదిగ దండోరా జాతీయ నాయకులు నెమలి నర్సయ్య మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ ములుగు నియోజక వర్గ ఇంచార్జి వావిలాల స్వామి మాదిగ ఆధ్వర్యంలో గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయడంలో బాగంగా గ్రామాల్లో మాదిగలను ఉద్దేశించి నర్సయ్య, స్వామి మాట్లాడుతూ మహాజన ప్రజలకు అన్ని రంగాల్లో పూర్తిస్థాయి న్యాయం అభివృద్ధి మంద క్రిష్ణ మాదిగ నాయకత్వంలో మహాజన సోషలిస్ట్ పార్టీ రాజ్యధికారంతోనే పూర్తిగా సాధ్యమని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ ములుగు జిల్లా నాయకులు వావిలాల సాంబశివరావు, ఎంఆర్‌పీఎస్ మంగపేట మండల ఇంచార్జ్ గుగ్గిళ్ళ సురేష్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు పాలమాకుల సోంనర్సయ్య, బొర్ర అంజయ్య, కర్నె గోపి, పడిదరల సారయ్య, పెద్దబాబు, వెంకటయ్య, కర్నె సత్యం, ఎంఆర్‌పీఎస్ మండల నాయకులు గుగ్గిళ్ళ నర్సింహారావు, ప్రశాంత్ తదితరులు పాల్గోన్నారు.

## ఎమ్మెల్యే సీతక్కను విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదు



ఏటూర్‌నాగారం, జూన్ 21, ప్రభాతవార్త:

ములుగు ఎమ్మెల్యే సీతక్కను విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నాయకులకు రెడ్ కో చైర్మన్ సతీష్‌రెడ్డి, జెడ్పి చైర్ పర్సన్ బడే నాగజ్యోతిలకు లేదని, వారి స్థాయికి తగిన మాటలు మాట్లాడాలని ఏటూర్‌నాగారం కాంగ్రెస్ మండల మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ జెర్పుల అమృత అన్నారు. కాంగ్రెస్ మండలపార్టీ సమావేశం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులైన సతీష్‌రెడ్డి, నాగ జ్యోతిలు ములుగు జిల్లా ప్రజలకు ఏప సహకారాలు అందించారు? ములుగు జిల్లా అభివృద్ధిలో వారి పాత్ర ఏమిటో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని రూ. 17 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో దేశంలో రెండవ ధనిక రాష్ట్రాన్ని కేసీఆర్ చేతిలో పెడితే 9 సంవత్సరాల పాలనలో రూ. 5 లక్షల కోట్లు అప్పు చేశారని విమర్శించారు. రాబోయే ఎన్నికలలో టీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గంలో ఘోరంగా ఓడి పోతుందనే భయంతో ఎమ్మెల్యే సీతక్కపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. సీతక్కను విమర్శించే ముందు మీ అర్హత , మీ స్థాయి ఏమిటో తెలుకొని మాట్లాడాలని రఘు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ సీనియర్ నాయకుడు ఎండి. ఖలీల్ ఖాన్, పీఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు, మండల అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, టౌన్ అ ధ్యక్షులు సులేమాన్, గౌష్, రమేష్,, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

### తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి

### కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క



వెంకటాపూర్(రామప్ప) ప్రభాతవార్త: వెంకటాపూర్ మండల కేంద్రంలోని ఎస్టీ నాయకు పోడు కాలనీ ప్రజలతో సమావేశమైన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దశాబ్ది ఉత్సవాల పేరుతో కోట్ల రూపాయల ప్రజా ధనం వృధ చేస్తున్నారు అని, ఉండడానికి ఇల్లు లేక తర్పాలు వేసుకుని ముఖ్యమంత్రి కేసీఆర్ డబుల్ బెడ్ రూం ఇస్తాడు అని, వెయ్యి కండ్లతో ఎదిరి చూస్తున్న ప్రజలకు దశాబ్ది కాలములో నిరాశే మిగిలింది. అని అసెంబ్లీ సాక్షిగా కెసిఆర్ పోడు భూములకు పట్టాలు ఇస్తా, అవసరం అయితే కుర్చీ వేసుకుని మీ సమస్య పరిష్కారం చేస్తా అని చెప్పడం కూడా దశాబ్ది కాలం అవుతుంది. కానీ పోడు భూముల సమస్య పరిష్కారం కాలేదు దళితులకు మూడుకెరాల భూమి ఇస్తా కెజీ టూ పీజీ ఉచిత నిర్బంధ విద్య అమలు చేస్తా ఏక కాలంలో రైతు రుణమాఫీ చేస్తా అని ముఖ్యమంత్రి చెప్పడం దశాబ్ది కాలం అవుతుంది కానీ, ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదు. మరి ఏమి సాధించారు అని, కేసీఆర్ దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్నారో మకు అర్థం కావడం లేదు. అభివృద్ది అంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు ప్రతి పేద వాడి నైతిక అభివృద్దే రాష్ట్ర ప్రభుత్వ అభివృద్దిగా పిలువబడుతుంది. కేసీఆర్ పాలనలో ఏ ఒక్క పేదోడు సంతోషంగా లేరు. అమ్ముదం అంటె అడవి, కొందాం అంటే కొరివి అన్నట్లు ఉంది. రైతుల ధాన్యం కొనుగోలు చెయ్యరు, చేసిన తరుగు తమే పేరుతో క్వింటాలకు 5 నుండి 10 కేజీలు కట్ చేస్తారు. ఇలా రైతులను ఇటు మిల్లర్లు దాలరులు పీల్చి పిప్పి చేస్తున్న పరిస్థితి, ఈ రాష్ట్రం లో ఉంది రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు రైతుల బాధలు పట్టవా అని నేను అడుగుతున్న కేసీఆర్ పాలన పోవాలి, కాంగ్రెస్ పాలన రావాలని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి రావడనికి ఒక అవకాశం ఇవ్వండి ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తాం 5 లక్షలతో ఇండ్లు కట్టిస్తామని, రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తాం, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పిస్తాం రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, రైతుల పాలిట శాపంగా మారిన ధరణి పోర్టల్ రద్దు చేస్తాం. కౌలు రైతులకు కూడా రైతు బంధు ఇచ్చి మా ప్రభుత్వం ఆదుకుంటుంది అని సీతక్క అన్నారు. నాయకపోడుల సమస్యలు త్వరలోనే పరిష్కారం చేస్తానని గ్రామస్తులను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్‌రెడ్డి, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు బండి శ్రీనివాస్, సీనియర్ నాయకులు మిల్కూరి ఐలయ్య, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిలి రవి, ఎంపీటీసీ జంగిలి శ్రీలత, గ్రామకమిటీ అధ్యక్షులు చేన్నోజు శ్రీనివాస్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి చక్రవు రాజు, గ్రామకమిటీ మాజీ అధ్యక్షులు కొంపెల్లి రాజిరెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు బుస సాంబయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు జకీర్, గ్రామకమిటీ ప్రధాన కార్యదర్శి నల్ల కోటి, మాజీ సర్పంచ్ రహీముద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# సికిల్‌సెల్ వ్యాదిని ఎదుర్కొనెందుకు ప్రణాళిక రూపొందించాలి

మహబూబాబాద్, జూన్21, ప్రభాతవార్త



సికిల్‌సెల్ వ్యాది జన్యుపరమైందని వంశపారంపర్యంగా వస్తున్న వాటిని ఎదుర్కొనేందుకు పక్కా ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో వైద్యశాఖ ఆధ్వర్యంలో వ్యాదిని నిరోదించడంపై సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జాతీయస్థాయిలో చేపడుతున్న సికిల్‌సెల్స్ కార్యక్రమం త్వరలో మొదలు పెట్టనున్నందున ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో సికిల్‌సెల్స్ వల్ల గార్ల, బయ్యారం, గూడూరు, గంగారం, కొత్తగూడ మండలాల్లో ప్రభావం ఎక్కువగా ఉన్నందున పక్కా ప్రణాళికతో ముందుకు పోవాలన్నారు. జిల్లాలో 0నుండి 40సంవత్సరాల లోపు గిరిజన ప్రజలకు పరీక్షలు నిర్వహించాలన్నారు. సికిల్‌సెల్స్ ప్రభావం గిరిజన ప్రాంతాలలో ఎక్కువగా ఉన్నందున వైద్యులు గ్రామస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేయాలని, ఎంపిడివో, తహశీల్దార్, ప్రజాప్రతినిధులు పాల్గొంటూ ప్రతి విద్యార్థికి ఆయుష్మాన్‌భారత్ హెల్త్ అకౌంట్ కార్డు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైమరి స్కూల్లో 100శాతం ఆధార్‌కార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి హరీష్‌రాజ్, ఆర్డివోలు కొమురయ్య, రమేష్, విద్యాశాఖ అధికారి రామారావు, మహిళాశిశుసంక్షేమ శాఖ అధికారిని వరలక్ష్మి, ఉపవైద్యాధికారులు అంబరీష, మురళీధర్, ఎంసిహెచ్ డాక్టర్ బిందుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆధ్మాత్మిక దినోత్సవం



కురవి, జూన్21, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం అధ్యాత్మిక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మండలకేంద్రంలోని భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయానికి జిల్లా కలెక్టర్ శశాంక వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం వేదమంత్రోచ్ఛరణల మధ్య కలెక్టర్‌ను స్వాంగతించారు. స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్ధప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్‌శర్మ, విఘ్నేష్, శ్రీనివాసులు, విజయ్‌కుమార్‌శర్మ, పుణ్యమూర్తి, తేజ, శివుడు, వినయ్, అబిలాష్, తహశీల్దారు రఫియుద్దీన్, ఆర్ఐ చక్రధర్, ఆలయ సిబ్బంది రవి తదితరులుపాల్గొన్నారు.

**-ఆలయంలో ఆధ్యాత్మిక ఉత్సవాలు:**

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కురవి ఆలయంలో ఆధ్యాత్మిక దినోత్సవంలో భాగంగా వీరభద్రస్వామి పుట్టుక గురించి కోదండ రామాచార్యస్వామి ఆధ్వర్యంలో ఆలయంలో ప్రవచనాలు చేపట్టారు. అనంతరం భారతనాట్యం, కుచిపూడి కళారూపాలు నిర్వహించారు.

# వేదశ్రీ యోగా హెల్త్ ఫిట్నెస్ సెంటర్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్: గ్రేటర్ వరంగల్ మహనగరం 22వ డివిజన్ వాసవి కాలనీ ఇన్నర్ విల్ క్లబ్ నందు బుధవారం ఉదయం 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవము వేదశ్రీ యోగా హెల్త్ ఫిట్నెస్ సెంటర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. యోగా దినోత్సవాన్ని 2015వ సంవత్సరంలో ప్రారంభించబడిందని 192 దేశాలలో ఎంతో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవము జరుపుకుంటున్నామన్నారు. ఇందుకు ప్రధాన కారకుడైన భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ అని ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా నరేళ్ల శోభావతి, షన్ముకచారి, ఇన్నర్‌విల్ క్లబ్ అధ్యక్షులు బండారి భార్గవి, సంస్థ నిర్వాహకులు, డైరెక్టర్ డాక్టర్ చిమ్మన మహేశ్వరరావు, చిమ్మనశ్రీ వీణ వారి ఆధ్వర్యంలో యోగా ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రముఖులు, స్థానికులు, డివిజన్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజాసంఘాల ఐక్య వేదిక పోరాటం

### పేదలను దోచి కార్పోరేట్ సంస్థలకు కట్ట పెడుతున్నారు

### ఐక్య పోరాటాలతోనే హక్కులను సంపాదించుకోవచ్చు

### రాష్ట్ర కన్వీనర్ ఎస్ వీరయ్య

మామునూర్ జూన్21 ప్రభాతవార్త: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ ప్రజల సమస్యలను మరిచి కార్పోరేట్ వ్యవస్థలకు దోచిపెడుతున్నారని అందుకే ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర ప్రజా సంఘాల పోరాట వేదిక కన్వీనర్ ఎస్ వీరయ్య అన్నారు. బుధవారం బస్సు యాత్రలో బాగంగా ఖిలా వరంగల్ మండలంలోని రంగసాయిపేట ఆర్టీఏ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వివిద ప్రజా సంఘాల నాయకులతో కలిసి మాట్లాడారు. గుడిసెలులేని వరంగల్ నగరాన్ని వచ్చే ఐదు సంవత్సరాల్లో ఓరుగల్లు ప్రజలు చూస్తారని గొప్పలు చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్‌రూం ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. పేదలు ఇండ్ల కిరాయిలు కట్టలేక పోతున్నారని పేద ప్రజల బతుకులు మార్చేందుకు ఎర్రజెండా పిలుపినిచ్చిందని అన్నారు. జక్కులొద్ది గుడిసెవాసుల పోరాటాలు దేశ నలుమూలల ఆకర్షించాయని అదే మాదిరిగా పోరాటాలతో ఏదైనా సాధించ వచ్చునని అన్నారు. 58,59జివో ప్రకారం పేదలకు పట్టాలు ఇవ్వాలని లేని పక్షంలో ప్రజలతో కలిసి ప్రత్యక్ష ఉద్యమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు, అనంతరం కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ మాట్లాడుతూ ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి పౌరుడికి స్వేచ్ఛగా జీవించే ముక్కును కల్పించిందని కూడు గుడ్డ నీడ కల్పించే ప్రాధమిక భాధ్యత పాలకులదేనని అన్నారు. ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, వంగారు రాములు, జగదీష్, ఎం సాగర్, ఎం రామస్వామి, ఎన్ రత్నమాల, సమ్మయ్య, డి సాంబమూర్తి, ఉసిల్ల కుమార్, హెచ్ శ్రీధర్, ఎ రవి, ఈ వెంకన్న, బి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.





## ఆరెకుల సంక్షేమ సంఘం విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

ఎల్కతుర్తి జూన్21 ప్రభాతవార్త: ఆరెకుల సంక్షమ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు కుడితాడి రాజు అధ్యక్షతన పదవతరగతి, ఇంటర్మీడియట్‌లో ఉత్తీర్ణులైన విధ్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జిల్లా అధ్యక్షులు హింగే శివాజీ, ఉపాధ్యాక్షులు సుకినే సుధాకర్ రావు, హింగే బాస్కర్ లు పాల్గొని బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉన్నత చదువులు సద్వినియోగం చేసుకోవాలని విధ్యార్థులు చదువుతో పాటు సామాజిక స్పృహ సంస్కారం అలవర్చుకోవాలని అన్నారు. తల్లిదండ్రులను గౌరవిస్తూ దేశ భక్తి గురు భక్తిని పెంపొందించుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు.

## అల్టిట్యూడ్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

ఎల్కతుర్తి జూన్21 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని అల్టిట్యూడ్ పాఠశాలలో పదవ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ సేవా సమితి ఆచార్య విష్ణు పాఠశాల కరస్పాండెంట్ పున్నూరి కార్తీక్‌లు విధ్యార్థులకు యోగాపై అవగాహన కల్పించారు. యోగాతో మానసిక శారీరకంగా ప్రశాంతత ఆరోగ్యంగా ఉండుటకు తోడ్పడుతుందని మనుసు చురుకుగా ఉండాలంటే ప్రస్తుత రోజుల్లో ఒక్కటే మార్గమని తెలిపారు. యోగాతో శారీరక సమతుల్యత ఆరోగ్యకరమైన జీవితం సుందరమైన శరీరాకృతి అలసట తగ్గుటకు జీవక్రియ మెరుగు పరుచుటకు ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు.

అధిక రక్తపోటు గుండెపోటు మధమేహం మానసిక ఒత్తిడి నుండి కాపాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యయులు విధ్యార్థులు పాల్గొన్నారు.

# జంతు జీవహింస నిరోధక చట్టన్ని కఠినంగా అమలు చేయాలి

## హన్మకొండ జిల్లా కలెక్టర్, ఛైర్మన్ సిక్తా పట్నాయక్

**వరంగల్ జూన్21 ప్రభాతవార్త:**
గోవధ అక్రమ రవాణ నిర్మూలనకై జంతు జీవహింస నిరోధక చట్టన్ని కఠినంగా అమలు చేయాలని హన్మకొండ జిల్లా కలెక్టర్, ఛైర్మన్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ లో జిల్లా అధికారులతో గోవధ అక్రమ రవాణ నిర్మూలనకె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 29న బక్రీధ్ పండగ సంధర్భంగా ఆవుల అక్రమ రవాణ నిరోధించడానికి పశు సంవర్ధక శాఖ, అటవీశాఖ, రవాణ మార్కెటింగ్ శాఖలు, ఎన్‌జీవోల శాఖలతో సమీక్షించారు. నిభందనలకు విరుద్ధంగా మూగజీవాలను క్రూరత్వంగా రవాణ చేసి వదించే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని సదరు యాజమాన్యాలపై కఠిన తరమైన కేసులు పెట్టాలని సూచించారు. పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జంతు రవాణలో సంరక్షణ జాగ్రత్తలు పాటించక పోతే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని తనికీలు విస్తృతం చేయాలని విధి నిర్వాహనలో అప్రమత్తంగా ఉండాలని లేకుంటే చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డా.వెంకట రమణ, జడ్పిసిఈవో ఎస్.వెంకటేశ్వర రావు, హన్మకొండ ఎసిపి కె.కిరణ్ కుమార్, డిపిఆర్‌వో లక్ష్మణ్, డాక్టర్ కె.గోపాల్ రావు. మున్సిపల్ వెటర్నరీ అధికారి డాక్టర్ చంద్రమౌళి, ఎస్‌పిసిఎ సభ్యులు డాక్టర్ సధీర్ కుమార్, ఎస్‌పిఎస్‌ఎ సభ్యులు జగదీశ్వర్, డిపివో పురుషోత్తం, డిటిసి నాగరాజు, డిప్యూటి సిటివో అబ్దుల్ హాయ్, జిల్లా విధ్యాశాఖ అదికారి డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రవి కుమార్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ వినయ్, డాక్టర్ మాలతి, డాక్టర్ బాల కృష్ణ, డాక్టర్ దీపికి తదితరులు పాల్గోన్నారు.



# వరంగల్ వార్త

# ఇంటింటి ఓటరు సర్వేను వేగవంతం చేయండి

## బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
ఇంటింటి ఓటరు సర్వేను వేగవంతం చేయాలని బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశించారు. బుదవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో బిఎల్‌వో సూపర్వైజర్, బిల్ కలెక్టర్లతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమీషనర్ పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఎన్నికల కమీషనర్ జారీ చేసిన షెడ్యూలు ప్రకారం ఇంటింటి ఓటరు సర్వేను పూర్తి చేయడం, ఒక ఇంటిలో ఆరుగురు కంటే ఎక్కువ మంది ఉంటే వారిని గుర్తించి సర్వే నిర్వహించడం వాదనలు(క్లైమ్స్) అభ్యంతరాలను పరిష్కరించడం పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ఇంటింటి ఓటరు సర్వేను ఈ నెల 23లోగా పూర్తి చేయాలని ఫారం 6, 7, 8 సంబంధించిన సమాచారాన్ని నమోదు చేసే కార్యక్రమంలో సంజాయిషీ తీసుకోవాలని, నూతనంగా ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి సారించి అక్టోబర్ 1 లోగా అర్హులను ఓటర్లుగా నమోదుపై ప్రత్యేక దృష్టి సారించి అక్టోబర్ 1 లోగా అర్హులను ఓటర్లుగా నమోదు చేయాలని, ఎన్నికల కమీషన్ జారీ చేసిన చెక్ లిస్ట్(గుర్తింపు జాబితా) యందు వాస్తవ సమాచారాన్ని నమోదు చేయాలని కమీషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఇంచార్జి అదనపు కమీషనర్ అనిసూర్ రషీద్, డిడబ్ల్యూవో ఎ.శారద, వరంగల్ డీఎంఅండ్‌హెచ్‌వో డా.వెంకటరమణ, ఏసీపీ బోనాల కిషన్, సిడిపివో విశ్వజ, డిప్యూటి కమీషనర్ శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ ఫణికుమార్,ఎన్నికల డిప్యూటి తహసీల్దార్ రవి తదితరులు పాల్గొన్నారు.

# యోగా భారత దేశ సంస్కృతికి ఆనవాలు

## ఆరోగ్య సూత్రానికి పూర్వీకుల అందించిన వరం

## ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రదాన న్యాయమూర్తులు



**వరంగల్ జూన్21 ప్రభాతవార్త:**
యోగాతో మన భారతదేశ సాంప్రదాయం సంస్కృతికి ఆనవాలని వరంగల్ హన్మకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు కె.రాధాదేవి, యం,కృష్ణమూర్తిలు అన్నారు. పదవ అంతర్జాతీయ యోగ దినోత్సవంలో బాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాల సేవా సదన్ కార్యాలయంలో యోగాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ యోగాను దిన చర్యలో బాగంగా అలవాటు చేసుకోవాలని మన బారత సంస్కృతికి ఖర్చు లేకుండా పూర్వీకులు ఉచితంగా అందించిన గొప్ప ఆరోగ్య ప్రధాయిని అని అన్నారు. యోగాతో మానసిక శారీరకంగా ప్రశాంతత ఆరోగ్యంగా ఉండుటకు తోడ్పడుతుందని మనుసు చురుకుగా ఉండాలంటే ప్రస్థుత రోజుల్లో యోగా ఒక్కటే మార్గమని తెలిపారు. యోగాతో శారీరక సమతుల్యత ఆరోగ్యకరమైన జీవితం సుంధరమైన శరీరాకృతి అలసట తగ్గుటకు జీవక్రియ మెరుగు పరుచుటకు ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. అధిక రక్తపోటు గుండెపోటు మధమేహం మానసిక ఒత్తిడి నుండి తీవ్రమైన రుగ్మతులనుండి కాపాడుతుందని చరిత్ర సాక్షిగా గురవులనుండి తేట తెల్లం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయసేవాదికార సంస్థ వరంగల్ కార్యదర్శి జె.ఉపెందర్ రావు, హన్మకొండ జిల్లా న్యాయవాదుల అశోసియేషన్ అధ్యక్షులు వై.శ్యాంసెందర్ రెడ్డి, పాల్గొన్నారు.

# యోగాతో మానవాలికి యోగ క్షేమమే

## ఆధునిక కాలంలో కాలంతో పరుగెడుతున్న మనుషులు

## తీరికి లేని జీవితానికి చెప్పరనాని రుగ్నతలెన్నో

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు



**వరంగల్ జూన్21 ప్రభాతవార్త:**
అంతర్జాతీయ యోగ దినోత్సవంలో బాగంగా బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు వరంగల్ తూర్పు కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు అధ్యక్షతన నిర్వహించిన యోగా కార్యక్రమంకు జాతీయ మొగా చాంపియన్ మహిళా యోగ్ చాంపియన్ ఢిల్లీ రాష్ట్ర ఉపాధ్యాక్షురాలు నీలం నిర్మల ముఖ్య అతిదిగా పాల్గొని నిర్వహించారు. ఈ సంధర్భంగా కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ ఆధునిక కాలంలో కాలంతో పరుగెడుతున్న మనుషులు ఉధ్యోగం వ్యాపారం చదువు ఇతరత్రా పనుల్లో తీరికి లేని జీవితానికి చెప్పరనాని రుగ్నతలెన్నో ఏర్పడుతున్నాయని మన బారత సంస్కృతికి ఖర్చు లేకుండా పూర్వీకులు ఉచితంగా అందిచిన గొప్ప ఆరోగ్య ప్రధాయినని అన్నారు. ఈ రోజు చరిత్రలో పూర్వీకుల వాడుకలో అత్యంత ప్రాధాన్యత కలిగిన యోగాకు దేశ ప్రధాని గౌరవ నరేంద్ర మోదీ చొరవతో ప్రతి ఇంటికి చేరిందని అన్నారు. యోగాతో మానసిక శారీరకంగా ప్రశాంతత ఆరోగ్యంగా ఉండుటకు తోడ్పడుతుందని మనుసు చురుకుగా ఉండాలంటే ప్రస్థుత రోజుల్లో ఒక్కటే మార్గమని తెలిపారు. యోగాతో శారీరక సమతుల్యత ఆరోగ్యకరమైన జీవితం సుంధరమైన శరీరాకృతి అలసట తగ్గుటకు జీవక్రియ మెరుగు పరుచుటకు ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. అధిక రక్తపోటు గుండెపోటు మధమేహం మానసిక ఒత్తిడినుండి తీవ్రమైన రుగ్మతులనుండి కాపాడుతుందని చరిత్ర సాక్షిగా గురవులనుండి తేట తెల్లం అవుతుందని అన్నారు. ప్రస్థుత సమాజానికి యవతి యువకులు యోగాతో జరిగే సత్పలితాలను అవగతం చేసుకుని జీవన విధానంలో నిత్య ప్రక్రియలో ఓ బాగం చేసుకుని అలవాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రచార కార్యదర్శి బైరి శ్యాం సుందర్, జిల్లా ఉపాధ్యాక్షులు కనుకుంట్ల రంజిత్, జిల్లా కార్యదర్శి ముంద్రాతి వెంకటేశ్వర్లు, ఓం ప్రకాష్ కొలారియా, అల్లి అజయ్, ఇంటెల ప్రసాద్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్రుని సన్నిదిలో దశాబ్ది ఉత్సవాలు



**భీమదేవరపల్లి జూన్21 ప్రభాతవార్త:**
మండలంలోని వీరభద్రుని సన్నిధిలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా ఆధ్యాత్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. దేవాదాయ దర్మాదాయ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు ఆలయ ఈవో కిషన్ రావు మాట్లాడుతూ ఆధ్యాత్మి దినోత్సవంలో దేవస్థానం చుట్టూ ప్రహారీ గోడ నిర్మాణం అలంకారం విధ్యుత్ ధీపాలు పూలదండలతో అలంకారం చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు ఉపాలయంలో ప్రత్యేక విశేష పూజలు వేద పారాయణాలు రుధ్రహోమాలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఆలయ అభివృద్ధికి పాటపడిన దాతలకు విదాళాలు సమర్పించిన దాతలకు ప్రశంశా పత్రాలు అందించామని ఆలయ ఈవో కిషన్ ఈ సంధర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్యకులు అర్చకులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధళితులపై దాడులు చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

## ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మెంకన్న మాదిగ

**ఎల్కతుర్తి జూన్21 ప్రభాతవార్త:**
ధళితులపై దాడులు చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సాతూరి మెంకన్న మాదిగ డిమాండ్ చేశారు. మండలంలోనే కాకుండా గ్రామాల్లో ధళితుల భూములు ఆక్రమిస్తూ ఉన్నత వర్గాలు దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. నాలుగు రోజుల క్రితం మండలంలోని ఇంద్రనగర్‌లో నోముల జయంత్ రావు ఆయన అనుచరులుగా చలాయిస్తున్న ఆర్ఎంపి డా.దేవేందర్ రెడ్డి ఆగడాలు మితిమీరి పోతున్నాయని 1979లో అప్పటి ప్రభుత్వం కెటాయించిన ఇండ్ల స్థలాలను ఇప్పుడు ఆక్రమించడం ధౌర్జన్యం అన్నారు. ముల్కనూర్ వాస్తవ్యులు డా.జయంత్ రావు మరణించిన వారిపై నకిలీ ధస్తావేజులు సృష్టించి ధళిత భూములు కబ్జా చేయడం అదేంటని ప్రశ్నించిన వారిపై కులం పేరుతో దూషించడం ఉన్నత వర్గాల అహంకారానికి నిధర్శనం అన్నారు. సంభందిత అధకారులు పుమోటోగా తీసుకుని చర్యలు తీసుకోవాలని, స్థానికప్రజా ప్రతినిధులు చొరవ తీసుకుని భాధితులకు న్యాయం చేయాలని లేని పక్షంలో ప్రజలను కలుపుకుని పోరాటాల చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధళిత సంఘం రాష్ట్ర నాయకులు బొంకూరి భద్రయ్య, సాతూరి రాజమౌళి, కడారి మురళి, తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ నేతల భూకబ్జాలను అడ్డుకున్నందుకే హత్య

**- హత్యకు సూత్రదారి జనగామ ఎమ్మెల్యే**
**- హంతకులను శిక్షించాలి**
**- బీఎస్పీ ర్త్రాష అధ్యక్షుడు డా.ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్**

**బచ్చన్నపేట, జూన్ 21 ప్రభాతవార్త :**
బీఆర్ఎస్‌నేతల భూకబ్జాలను అడ్డుకున్నందుకే రిటైర్డు ఎంపీడీవో నల్ల రామకృష్ణయ్యను దారుణంగా హత్యచేశారని బహుజన సమాజ్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ అన్నారు. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పోచన్నపేటలో కిరాయి హంతకుల చేతిలో ఇటీవల దారుణహత్యకు గురైన రిటైర్డ్ ఎంపీడీవో నల్ల రామకృష్ణయ్య కుటుంబ సభ్యులను బుధవారం ఆయన పరామర్శించారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆయన అనుచరులు ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములను అక్రమంగా కబ్జా చేస్తుంటే అడ్డుకున్నందుకే సుఫారీ హంతకులచే



రామకృష్ణయ్యను దారుణంగా హతమార్చారన్నారు. హత్యకు సూత్రధారులైన జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, జడ్పీ వైస్‌చైర్‌పర్సన్ బర్త అంజయ్య, సర్పంచ్ సతీష్‌రెడ్డిని పోలీసులు ఎందుకు అరెస్టు చేయడం లేదని అన్నారు. సీఎం కేసీఆర్ అండతో బీఆర్ఎస్ నేతలు హత్యకు పాల్పడ్డారని ఆరోపించారు. హంతకులను కాపాడుతున్న స్థానిక ఎమ్మెల్యేపై, సూత్రదారులపై పీడీ యాక్టుకేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సీఎం ఫామ్‌హౌస్‌కు కూతవేటు దూరంలో జరిగిన హత్యను కేసీఆర్ ఎందుకు ఖండించడం లేదని ప్రశ్నించారు. పట్టపగలు కిడ్నాప్ చేసినా పోలీసులు సకాలంలో స్పందించి కేసునమోదు చేయకపోవడం దారుణమన్నారు. హంతకులను పట్టుకోవడంలో పోలీసులు పూర్తిగా వైఫల్యం చెందారని ఆరోపించారు. నిత్యం పేదల పక్షాన న్యాయంకోసం పోరాడుతున్నందుకే దారుణంగా హత్యచేశారని తెలిపారు. రాజకీయ నాయకులు, పోలీసుల అండతోనే హంతకులు తప్పించుకు తిరుగుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో దళితులపై దాడులు పెరిగాయని, కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నేతల భూకబ్జాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరుపాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో గుండాలకు టికెట్లు ఇచ్చే బీఆర్ఎస్ పార్టీని ఓడించాలన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు సిద్దయ్య, ఇన్‌చార్జి నీర్మాల రత్నం, నియోజకవర్గ ఇన్‌చార్జి జేరిపోతుల కుమార్, తాళ్లపల్లి వెంకటస్వామి, సోమారపు ఉపేందర్ పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక దినోత్సవంలో భాగంగా సుదర్శనయాగం

**చిల్పూర్, జూన్ 21 ప్రభాతవార్త :**
చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి దేవాలయంలో దేవాదాయ శాఖ వారి సౌజన్యంతో చిల్పూర్ గుట్ట ఎ బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబిధ ఉత్సవాలలో భాగంగా నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా హాజరు కాగా, విశిష్ట అతిథిగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా బుధవరం ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి దేవాలయంలో సుదర్శన యాగం నిర్వహించినట్లు తెలిపారు. యజ్ఞ



యాగాలు, హోమాలు లోక కళ్యాణం కోసం చేస్తూ ప్రజలు సుఖసంతోషాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రెండవ తిరుపతిగా చిల్పూర్ శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి దేవాలయం ప్రసిద్ధి గాంచిందన్నారు. అనంతరం ధూప దీప నైవేద్యాలు మంజూరైన దేవాలయాలకు సంబంధించిన అర్చకులకు ఎమ్మెల్యే రాజయ్య చేతుల మీదుగా ధూప దీప నైవేద్యం మంజూరు పత్రాలను అందచేశారు. ఈసందర్భంగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో వివిధ కళారూపాలతో నిర్వహించబడిన సాంస్కృతి కార్యక్రమాలను తిలకించారు. కార్యక్రమంలో ఈవో లక్ష్మీప్రసన్న, ఏసీపీ రఘుచందర్, సీఐ సంతోష్‌కుమార్, ఎస్ఐ బొల్లం వినయ్‌కుమార్, సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్, సొసైటీ వైస్‌చైర్మన్ మూల నాగరాజు, మండల పార్టీ అధ్యక్షుడు భూక్యరమేష్‌నాయక్, ఉపాధ్యక్షులు వెల్పుల గట్టయ్య, కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మార్వో దేవాసింగ్, ఎంపీవో మధుసూదన్, అర్చకులు రవీందర్శర్మ, సౌమిత్ర రంగమాచార్యులు, కృష్ణమాచార్యులు, రమేష్, వీరన్న, విశాల్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ను మేము అవమానించలేదు

**స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 21 ప్రభాతవార్త :**



మండలంలోని రంగరాయగూడెం గ్రామంలో మంగళవారం జరిగిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అంగన్‌వాడీ భవన ప్రారంభోత్సవ కార్యస్థానిక సర్పంచ్ మోదంపల్లి అనూషను అవమానించలేదని రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ తోట వెంకన్న తెలిపారు. బుధవారం గ్రామంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ గ్రామంలోని పిల్లల సౌకర్యార్థం తన సొంత ఖర్చులతో అంగన్‌వాడీ భవన నిర్మాణం చేసి ప్రభుత్వానికి అంకితం చేసిన పాల్వాయి వెంకట్‌రెడ్డికి సదా రుణపడి ఉంటామని అన్నారు. ఈ భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మోదంపల్లి అనూష స్టేజీపై కూర్చోవడం జరిగిందన్నారు. మంత్రిని సన్మానించే క్రమంలో సర్పంచ్ మంత్రి వద్దకు వచ్చే సందర్భంలో ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడడం చేత సర్పంచ్ స్టేజీ పక్కన నిలబడడం జరిగిందన్నారు. ఆ తరువాత సర్పంచ్‌స్టేజీపైకి రాలేదని తమ వల్ల ఎటువంటి అవమానం జరగలేదని తెలిపారు. కావాలనే తమపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. ఏదేమైనా తమ గ్రామంలో అంగన్‌వాడీ భవనం నిర్మించి ప్రభుత్వ పరం చేసిన పాల్వాయి వెంకట్‌రెడ్డికి పాదాభివందనం చేస్తున్నామని వెంకన్న తెలిపారు. అదేవిధంగా దాతలు ముందుకు వచ్చి గ్రామాభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నెలమంచ శైలజ అజయ్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు చట్ల సురేష్‌గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ తోట అంజనేయులు, వార్డుసభ్యులు అబ్రహం, నాయకులు మందపురం ప్రభాకర్, మల్లయ్య, మోదంపల్లి మహేష్, వీరగోని ఉప్పలయ్య, చట్ల దేవేందర్ పాల్గొన్నారు.

# తెలంగాణకోసం జీవితాన్ని అంకితంచేసిన మహనీయుడు జయశంకర్

**-మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

**కొడకండ్ల, జూన్ 21 ప్రభాతవార్త :**
మండలకేంద్రంలో ఆచార్య జయశంకర్‌సార్ వర్ధంతి సందర్భంగా బుధవారం రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆయన



చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జయశంకర్ సార్ తెలంగాణే ఊపిరిగా శ్వాస ఉన్నంత వరకు తెలంగాణకోసం ఉద్యమించారని ఆవిభాజ్య ఆంధ్రప్రదేశ్‌లో పాలకుల హయాంలో తెలంగాణకు ఎదురైన నష్టాలు, కష్టాలను వివరిస్తూ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో నింపి ప్రత్యేక తెలంగాణ కోసం జయశంకర్ కలలు కన్నారన్నారు. జయశంకర్ స్ఫూర్తితో ప్రత్యేకరాష్ట్ర సాధన ఉద్యమాన్ని కొనసాగించి మొక్కవోని దీక్షతో ధైర్యంగా పోరాడి తెలంగాణ సాధంచుకున్నామని మంత్రి కొనియాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ అంజయ్య, ఎంపీడీవో సురేందర్‌నాయక్, ఎంపీపీ జ్యోతి, స్థానిక సర్పంచ్ పసునూరి మధుసూదన్, మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ, మార్కెట్ కమిటీ చైర్మన్ పేరం రాము, ఎంపీటీసీలు కె.విజయలక్ష్మి, అమరేందర్‌రెడ్డి, అందె యాకన్న, మాజీ ఎంపీపీ జక్కుల విజయమ్మ, కార్యదర్శి గంట శ్రీను, దేశగాని సతీష్, సర్పంచన రాగ్యానాయక్, ఉపసర్పంచ్ బోయిని రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణలో ఆధ్యాత్మిక శోభ..

**- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**



**పాలకుర్తి, జూన్ 21 ప్రభాతవార్త :**
రాష్ట్ర అవతరణ తరువాత తెలంగాణలో ఆధ్యాత్మిక శోభ పరిఢవిల్లుతున్నదని సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అన్ని దేవాలయాలకు పూర్వ వైభవం వచ్చిందని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా ఆధ్యాత్మిక మహోత్సవం పురస్కరించుకుని మండలకేంద్రంలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంత్రి దయాకర్‌రావు ప్రత్యేకపూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మతాలు, కులాలకు సముచిత గౌరవం దక్కుతుందని, దేవాలయాలకు కనీస ధూప దీప నైవేద్యాలు లభిస్తున్నాయని అన్నారు. కనీవిని ఎరుగని రీతిలో యాదగిరిగుట్టను అభివృద్ధి చేశారని, పాలకుర్తిలో చారిత్రక ఆధ్యాత్మిక సాహిత్య, పర్యాటక పరివ్యాప్తం అయ్యిందన్నారు. సీఎం కేసీఆరన స్వరాష్ట్రానిన ఆధ్యాత్మిక తెలంగాణగా మారుస్తున్నారని, కనీవిని ఎరుగని రీతిలో దేవాలయాల అభివృద్ధి జరుగుతుందన్నారు. కేసీఆర్ ఆశిస్సులతో పాలకుర్తి, బమ్మెర, వల్మిడి కారిడార్ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నామని పాలకుర్తి గొప్ప క్షేత్రం. ఇది చారిత్రాత్మకం అన్నారు. నియోజకవర్గంలోని అన్ని మసీదులు, చర్చిలకుకూడా పూర్వ వైభవం వచ్చిందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ఎంత అవసరమైతే అంత చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు

**జనగామ టౌన్, జూన్ 21 ప్రభాతవార్త :**



జనగామ జిల్లాకేంద్రంలో 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను బుధవారం బతుకమ్మ కుంటలో బజరంగ్ యోగసంస్థాన్ గీతేష్ బజాజ్ (యోగా గురువు) వారి గ్రూప్ ద్వారా యోగోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ యోగ సంస్థాన్ పిలుపు మేరకు జనగామ వాసులు అధికసంఖ్యలో పాల్గొని ఆరోగ్యవంతమైన , ఆరోగ్యవంతమైన దేశ నిర్మాణ ప్రతిజ్ఞలో పాల్గొన్నారు. ఈసందర్భంగా అందరుకలిసి యోగా చేశారు. అనంతరం యోగా శిక్షకులు గీతేష్ బజాజ్ మాట్లాడుతూ మానసిక, శారీరక, ఆధ్యాత్మిక ధృఢత్వానికి యోగ ఎంతో అవసరమని ఆయన తెలియచేశారు. కార్యక్రమంలో స్థానిక బాణాపురం హనుమాన్ దేవాలయం నిర్వాహకులు విజయ్‌కుమార్ బజాజ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి,వివిధ పాఠశాలల టీచర్లు, ఆటోమొబైల్ షాపు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ నేతలు

**పాలకుర్తి, జూన్ 21 ప్రభాతవార్త :**



మండలకేంద్రానికి చెందిన చిన్నాల అభిసారిక ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం బీజేపీ రాష్ట్ర నాయకులు రామ్మోహన్‌రెడ్డి మృతు రాలు కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యంతో ఉండాలని అన్నారు. కుటుంబ అవసరాల నిమిత్తం ఆర్థిక సహాయం అందచేశారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్, నాయకులు సృజన్‌కుమార్, కమ్మగాని శ్రీకాంత్, నవీన్‌రెడ్డి, పెనుగొండ సోమేశ్వర్, శ్రావణ్‌కుమార్, ఎండి.రిజ్వాన్, ఉపేందర్‌చారి, బండిరాజు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ భర్త పెత్తనం ఏంటీ..?

**- సర్పంచ్ మోదంపల్లి అనూష**



స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 21 ప్రభాతవార్త :
తాను దళిత మహిళ సర్పంచ్ అయినందుకు బీఆర్ఎస్ నాయకులు తనపై వివక్ష చూపుతున్నారని రంగరాయగూడెం సర్పంచ్ మోదంపల్లి అనూష ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని రంగరాయగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సర్పంచ్ మాట్లాడారు. మంగళవారం అంగన్‌వాడీ భవనం ప్రారంభోత్సవానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ముఖ్య అతథిగా పాల్గొని ప్రారంభించారు. ఐతే స్థానిక ఎంపీటీసీ నెలమంచ శైలజ భర్త అజయ్‌రెడ్డి మైక్ పట్టుకుని మాట్లాడి తనను స్టేజీపైకి ఆహ్వానించకుండా అవమానపరిచాడని, ఆయన పెత్తనం ఏమిటని ఆవేదన వ్యక్తంచేశారు. అసలు అంగన్‌వాడీ భవన నిర్మాణం చేయాలని పాల్వాయి వెంకట్‌రెడ్డిని కోరింది తామేనని సర్పంచ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ చేపూరి చిరంజీవి జిల్లా అధ్యక్షుడు నల్ల శ్రీరాములు మాట్లాడుతూ గ్రామంలో ప్రథమ పౌరురాలు సర్పంచ్ అని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే దళితులకు అయి ఉండి కూడా దళిత సర్పంచ్ నిలబడి ఉంటే పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఎమ్మెల్యే రాజయ్య తమ్ముడు ఒక సర్పంచ్ ఆయనకు ఇలాంటి అవమానం జరిగితే చూస్తు ఊరుకుంటాడని ప్రశ్నించారు. నోడల్ ఆఫీసర్ దీనికి సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈసమావేశంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇల్లందుల బాబు, జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, మండల అధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు ముసిగుంపుల వెంకన్న, మండల నాయకులు నలిమేల ఏలియా, సింగపురం వెంకటయ్య, మోదంపల్లి కుమార్, కొయ్యడ శోభ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ శివునిపల్లి గ్రామశాఖ కమిటీ ఎన్నిక



స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 21 ప్రభాతవార్త :
మండలంలోని శివునిపల్లి గ్రామంలో జిలనఆల కార్యదర్శి మేకల మల్లేశం, జనగామ జిల్లా ఓబీసీ జాయింట్ కోఆర్డినేటర్ కోల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు కుమ్మం ఉపేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో శివునిపల్లి గ్రామశాఖ అధ్యక్షులుగా నీల రాములు, ఉపాధ్యక్షులుగా గుర్రం సోమయ్య, ప్రధాన కార్యదర్శిగా మేడ బోయిన సమ్మయ్య, సహాయ కార్యదర్శిగా పింగిలి భిక్షపతి, గుర్రం శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా కొండ సమ్మయ్య కోశాధికారిగా మేడబోయిన యాదగిరి, గౌరవ అధ్యక్షులుగా నీల భిక్షపతి, నీల వెంకటేశ్వర్లు, గుర్రం దేవయ్య, గౌరవ సభ్యులుగా నాగబండి వెంకటరామ్ నర్సయ్య, పడకంటి కృష్ణమూర్తి, శ్రీనివాస్‌రెడ్డి, నీల రాజు, బైరపాక యాదగిరి, నీల సమ్మయ్య తదితరులు ఎన్నికయ్యారు. అదేవిధంగా మైనార్టీ సెల్ గ్రామశాఖ అధ్యక్షులుగా ఎండి.షకీర్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నీల రాకేష్, మండల నాయకులు పాల్గొన్నారు.

## విద్యా కమటీ చైర్మన్‌కు ఉత్తమ అవార్డు



నల్లబెల్లి, జూన్ 21, ప్రభాతవార్త
మండల కేంద్రానికి చెందిన ప్రాథమిక పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ సట్ల రమేష్‌గౌడ్‌ను ఉత్తమ ఎస్ఎంసి చైర్మన్‌గా విద్యాశాఖాధికారులు గుర్తించడంతో జిల్లా కలెక్టర్ ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జిల్లా విద్యాధికారి చేతుల మీదుగా రమేష్‌గౌడ్‌కు జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా రమేష్‌గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటు పాఠశాలలకు ధీటాగా సౌకర్యాలు ఉన్నాయని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన మండల ప్రజలకు పిలుపునిచ్చారు. అవార్డును అందుకున్నరమేష్‌కు మండల ప్రజలతో పాటు వివిధ శాఖల అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు



చెన్నారావుపేట, జూన్ 21, ప్రభాతవార్త
అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు మండలంలో బుదవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల గురుకులంలో యోగా గురువు ములుక ఐలయ్య ఆధ్వర్యంలో వేడుకలు చేపట్టారు. బాలికలకు యోగాసనాలు వేయించి అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బానోతు పత్తినాయక్, వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, జడ్పికోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, గురుకులం ప్రిన్సిపాల్ జ్యోతి, మాజీ జడ్పిటిసి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**లింగాపురంలో..**

అలాగే మండలంలోని లింగాపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ తప్పెట రమేష్ ఆధ్వర్యంలో యోగా వేడుకలు నిర్వహించారు. స్థానిక గోబ్రియా కుంట కట్టపై అమృత్ సరోవర్ పనులు చేస్తున్న ఉపాధి కూలీలతో యోగా నిర్వహించారు. వివిద ఆసనాలు చేశాక గ్రామ సర్పంచ్ వారిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామి ఈసి కిషోర్, పంచాయతీ కార్యదర్శి శ్వేత, టెక్నికల్ అసిస్టెంట్ మనోహర్, వార్డు సభ్యులు బరిగెల రాములు, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ తదితరులు ఉన్నారు.

**జయముఖిలో..**

అలాగే జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో యోగా వేడుకలు నిర్వహించారు. కళాశాల ఫైనలియర్ విద్యార్థులు యోగా మెంటర్ కుసుమ చందన వారికి ఆసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం శంకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జానకి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, హమీద్‌పాషా, సతీష్, అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.

## తెగిపడ్డ విద్యుత్‌వైర్లు ప్రయాణికులకు తీవ్ర అంతరాయం

నర్సంపేట, జూన్ 21, ప్రభాతవార్త
వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారిపై గిర్నిబావి దాటిన తర్వాత లక్నెపెల్లి సమీపంలో రోడ్డుపై కరెంటు తీగలు తెగిపడ్డాయి. దీంతో ప్రయాణికులకు తీవ్ర అంతరాయం కలిగింది. సుమారు గంట సమయం వరకు విద్యుత్ వైర్లు రోడ్డుపై నిలిచి ఉండటంతో భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. వెంటనే విద్యుత్ సిబ్బంది అప్రమత్తమై చర్యలు చేపట్టారు

## పాలకుర్తి వార్త

## చర్చిలో ప్రత్యేకప్రార్థనలు చేసిన మంత్రి



కొడకండ్ల, జూన్ 21 ప్రభాతవార్త :
మండలకేంద్రంలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆధాత్మిక దినోత్సవం సందర్భంగా బుధవారం చర్చిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతి రవీంద్రనాయక్, స్థానిక సర్పంచ్ పసునూరి మధుసూదన్, మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ, ఎంపీటీసీలు యాకన్న, కె.విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ ఎంపీపీ జకుల విజయమ్మ, ప్రభాకర్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు



పాలకుర్తి, జూన్ 21 ప్రభాతవార్త :
బీజేపీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను మండల అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ మాట్లాడుతూ ప్రపంచం మొత్తంమీద యోగాకు గుర్తింపు తెచ్చిన ఘనత నరేంద్ర మోడీదేనని అన్నారు. మోదీ వల్ల ప్రపంచం మొత్తం మీద నేడు యోగా దినోత్సవం జరుపుకుంటున్నారని, యోగవల్ల ప్రతీ ఒక్కరికి శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని, మనిషికి కలిగే ఒత్తిడుల నుంచి యోగా రక్షిస్తుందని, యోగా వలన మానవులు ఏ వృత్తిలోనైనా విజయం సాధించగలుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దార్థ విద్యానిలయం ప్రిన్సిపాల్ రవీందర్ యోగా గురువు రాజు, విద్యార్థులు, ఉపాధ్యాయులతోపాటు పలువురు నాయకులు నిరంజన్‌రెడ్డి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కురుమసంఘం నూతన కమిటీ



జనగామ టౌన్, జూన్ 21 ప్రభాతవార్త :
జనగామ జిల్లా కురుమ సంఘం నూతన కమిటీ సభ్యులను బుధవారం ఎన్నుకున్నారు. కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు యెగ్గే మల్లేశం కురుమ, రాష్ట్ర ఉపాధ్యక్షులు సెవెల్లి సంపత్‌కురుమ, జనగామ జిల్లా అధ్యక్షులు కంచెరాములు కురుమ చేతుల మీదుగా జిల్లా కురుమ సంఘం పూర్తి కమిటీని ఎన్నుకుని నియామక పత్రాలను అందచేశారు. కురుమసంఘం జనగామ జిల్లా కమిటీ నూతన అధ్యక్షులుగా కంచెరాములు, ఉపాధ్యక్షులుగా మోటెశ్రీనివాస్, ఆలేటి సిద్దిరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జాయ మల్లేశ్, సంయుక్త కార్యదర్శులుగా నోముల సోమయ్య, మంగ సత్యనారాయణ, పిక్క బీరప్ప, కార్యనిర్వహణ కార్యదర్శులుగా బాల్దె అంజనేయులు, బోరెల్లి సిద్దులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా యెగ్గే మల్లేశం మాట్లాడుతూ కురుమ సంఘం నూతన సభ్యులు కుల అభివృద్ధికి కృషి చేయాలని రాబోయే ఎన్నికల్లో కురుమ కులానికి చెందిన వ్యక్తుల గెలుపు కోసం పనిచేయాలని దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని జనగామ జిల్లా కేంద్రంలో త్వరగా ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ఉత్తమ అవార్డు గ్రహీతకు ప్రశంసల జల్లు

చిట్యాల, జూన్ 21, ప్రభాతవార్త

చిట్యాల మండలకేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ గోల్కోండ భిక్షపతి జిల్లా స్థాయి ఉత్తమ అవార్డును అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవ, దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ సేవలు కనబరిచిన వారిని ఉత్తమ అవార్డులకు ఎంపిక చేసి జిల్లా స్థాయిలో అవార్డులు ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ భిక్షపతి ఆశ్రమ పాఠశాల, కళశాలలోని విద్యార్థినీలను క్రమశిక్షణతో నడిపిస్తూ, పదవ తరగతి, ఇంటర్మీడియట్‌లో ఉత్తమ ఫలితాలు సాధించి ఆదర్శంగా నలిచారు. ఈమేరకు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, అదనపు కలెక్టర్ దివాకర, జిల్లా స్థాయి అధికారుల చేతుల



మీదుగా జిల్లా స్థాయి ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఉత్తయ అవార్డు అందుకున్న ప్రిన్సిపాల్ భిక్షపతిని జిల్లాలోని కళశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ బృందం, మండల ప్రజా ప్రతినిధులు, అధజకారులు ప్రశంసలతో ముంచెత్తారు. తన సేవలను గుర్తించి జిల్లా స్థాయి అవార్డు అందించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డికి, మండల ప్రజాప్రతినిధులకు, అధికారులకు ప్రిన్సిపాల్ భిక్షపతి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు

భూపాలపల్లి, జూన్ 21, ప్రభాతవార్త



భూపాలపల్లిలోని రామప్ప కాలనీ 1000క్వార్టర్స్‌లో యోగ మాస్టర్ అందరికీ యోగాసానాలు నిర్వహించారు. అంతర్జాతీయ యోగదినోత్సవం సందర్భంగా యోగా వల్ల కలిగే ప్రయోజనాలు తెలిపారు. యోగా ట్రైనర్ బాగం సీతా మహలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జయశంకర్

-జయశంకర్ విగ్రహనికి నివాళులర్పించిన ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి, జూన్ 21, ప్రభాతవార్త



తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జయశంకర్ సార్ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా భూపాలపల్లిలోని విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజేపి ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవం

భూపాలపల్లి, జూన్ 21, ప్రభాతవార్త



బిజేపి కార్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు. బిజేపి నాయకులకు, కార్యకర్తలకు యోగ సాధకులకు శ్రీ పరివార్ యోగ గురూజీ కుమార్ బాబుజీ యోగ శిక్షణను ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం వారికి బిజేపి ఆధ్వర్యంలో సన్మానించారు. బిజేపి జిల్లా అధ్యక్షుడు కన్నం యుగంధర్, బిజేపి యోగ ప్రముఖ్ దొంగల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీసెల్ పట్టణ అధ్యక్షుడిగా బౌతు రమేష్

భూపాలపల్లి రూరల్, జూన్ 21, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు బుధవారం నూతనంగా ప్రకటించిన కమిటీలో ఎస్సీసెల్ పట్టణ అధ్యక్షుడిగా బౌతు రమేష్‌ను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఎన్నిక అనంతరం రమేష్ మాట్లాడుతూ..రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి ఎస్సీసెల్ పని చేస్తుందని తెలిపారు. ఈబాధ్యత అప్పగించినందుకు జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డికి, సత్యనారాయణ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## సింగరేణి ఆధ్వర్యంలో యోగ డే వేడుకలు

భూపాలపల్లి, జూన్ 21, ప్రభాతవార్త



సింగరేణి జిఎం కార్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాస రావు హజరయ్యారు. అనంతరం వారు మాట్లాడారు. సింగరేణి వ్యాప్తంగా యోగాను ఆచరించడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మీకోసం మీారోగ్యం అనే నినాదంతో ప్రారంభించి యోగాను దీనిలో భాగం చేశారని జిఎం పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బండి వెంకటయ్య, ఎజ్ జోతి, రవికుమార్, తుకారాం, శివకేశవ రావు, సురేఖ, శ్యామ్ ప్రసాద్, ఆయా విభాగాల ఉన్నతాధికారులు, జియం ఆఫీస్ సిబ్బంది, రెస్క్యూ, యంవిటిసి, ఎస్అండ్‌పిసి సిబ్బంది పాల్గొన్నారు.

## జయశంకర్ సేవలు చిరస్మరణీయం

-కాంగ్రెస్ నేత గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి, జూన్ 21, ప్రభాతవార్త

తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మహనీయుడు జయశంకర్ సార్ అని వారి సేవలు చిరస్మరణీయమని టిపిసిసి సభ్యుడు, భూపాలపల్లి కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈకార్యక్రమంలో వారివెంట టిపిసిసి సభ్యులు చల్ల మధు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, వర్కింగ్ ప్రసిడెంట్ పిప్పాల రాజేందర్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక శంకర్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, ముఖ్య నాయకులు తోట సంతోష్, అంబాల శ్రీనివాస్, బుర్ర కొమురయ్య, ఆకుల మహేందర్, కేతిరి సుభాస్, గురజాల రవి, చుంచుల మహేష్, తోట రంజిత్, మహేందర్, నాను, రజినీకాంత్, సురేష్, శ్రీనివాస్, అజయ్, నరేష్, సంతోష్, ఉస్మాన్, రవి తదితరులు పాల్గొన్నారు.



## డ్రైవర్ సిఎం పిఎఫ్‌ను రద్దు చేయాలి

-సింగరేణి అద్దె వాహన యజమానుల డిమాండ్

భూపాలపల్లి రూరల్, జూన్ 21, ప్రభాతవార్త



భూఆపలపల్లి ఏరియా సింగరేణి భూనిర్వాసిత అద్దె వాహన యజమానుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం భూపాలపల్లి సింగరేణి ఏరియా జిఎం బళ్లారి శ్రీనివాస రావుకు కలిసి సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..సింగరేణీలో కాంట్రాక్టు పద్ధతిన అద్దె వాహనాలు నడుపుతూ భూనిర్వాసితులం నష్టపోతున్నామని, ఒకప్పుడు ఆరు సంవత్సరాల కాలపరిమితి ఉండేదని దానిని ప్రస్తుతం మూడు సంవత్సరాలకి తగ్గించిందని వాపోయారు. డ్రైవర్‌లకు సిఎం పిఎఫ్ సమస్య కష్టమైందని దానిన రద్దు చేయాలని, వాహనకాల పరిమితిని కూడా మూడు సంవత్సరాల నుండి 6సంవత్సరాలకు పెంచాలని సింగరేణీలో వాహనానికి లేదా డ్రైవర్‌కు ఏదైనా ప్రమాదం జరిగితే సింగరేణి సంస్థ బాధ్యత వహించి నష్టపరిహారం అందజేయాలని వారు కోరారు. మాయొక్క డిమాండ్లు వచ్చే నెల 5వ తేదీ లోపు పరిష్కరించాలని లేకుంటే అన్ని ఏరియాలో భూనిర్వాసిత అద్దే వాహన యజమానులు సమ్మెకు వెళ్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో భూనిర్వాసితుల వెహికల్ ఓనర్స్ అధ్యక్షుడు జాడీ అశోక్, ప్రదాన కార్యదర్శి గోన రవీందర్, కార్యవర్గ సభ్యులు జాపత్రి నరేష్, గుడేపు చందర్, నూనె సంజీవ్, పాత రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినీలు మానసిక ఒత్తిడికి లోనవ్వద్దు..

చిట్యాల, జూన్ 21, ప్రభాతవార్త

విద్యార్థినీలు ఏకాగ్రతతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని, ఎలాంటి పరిస్థితేుల్లో మానసిక ఒత్తిడికి గురికావద్దని వాయిస్ ఫర్ గర్ల్స్ సంస్థ శిభిరం ఇంచార్జ్ దాక్షాయిని తెలిపారు. మండలకేంద్రంలోని సాంఘీక సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో సఖి లీడర్ షిప్ స్పెషల్ క్యాంపు నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ధర్మసాగర్, కాటారం, శాయంపేట, ములుగు, హసన్‌పర్తి, చిట్యాల గురుకుల పాఠశాలలోని ఎనిమిదవ తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోల్కోండ భిక్షపతి, ట్రైనర్స్ దీప్తి, సిరి చందన, హరిక, విద్యార్థినీలు పాల్గొన్నారు.



# మిషన్ భగీరథ ద్వారా తాగునీరందించాలి

మహబూబాబాద్, జూన్21, ప్రభాతవార్త

మహబూబాబాద్‌పట్టణంలోని 36వార్డుల్లోని ప్రజలందరికి మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు అందించాలని సిపియం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం సిపియం మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ సూర్నపు సోమయ్య, వార్డు కౌన్సిలర్ బానోత్ పద్మల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈ దీక్షలకు హాజరైన సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. గత ఎన్నికల ముందు సిఎం కేసీఆర్ మిషన్ భగీరథ ప్రాజెక్టు ద్వారా ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ఇచ్చి త్రాగునీరు అందిస్తామని హామి ఇచ్చి నాలుగు సంవత్సరాలైనా త్రాగునీరు అందించడంలో



ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. 30నుండి 40సంవత్సరాల క్రితం వేసిన పాత పైప్‌లైన్‌లకు మిషన్‌భగీరథ పైప్‌లైన్ లింకు చేయడం వల్ల నీటి ఉద్రుతికి పాత పైప్‌లైన్ పగిలి నీరు వృదాగా పోతుందని వాపోయారు. పట్టణంలోని మాణిక్యనగర్, తోట బిక్షంనగర్ ఇంకా కొన్నికాలనీల్లో ఇప్పటికీ పైప్‌లైన్‌లు వేయలేదని దుయ్యబట్టారు. మానుకోట పట్టణంలో కొత్త పైప్‌లైన్ వేసి ప్రతిరోజు మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు అందించాలని లేనియెడల ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రాజు, జిల్లాకమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, పట్టణ కార్యదర్శి బానోత్ సీతారం, రావుల రాజు, చిపిరి యాకయ్య, అల్లి శ్రీనివాస్‌రెడ్డి, తోట శ్రీనివాస్, బానోత్ వెంకన్న, యమగాని వెంకన్న, కుమ్మరికుంట్ల నాగన్న, గౌని వెంకన్న, భాగ్యమ్మ, రమాదేవి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ప్రభుత్వ పాఠశాలకు సొంత భవనం నిర్మించాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూన్21, ప్రభాతవార్త

చౌళ్లతండలోని మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలకు సొంతభవనం ఏర్పాటు చేయాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. బుధవారం సంఘం ఆధ్వర్యంలో డిఈవో కార్యాలయ సూపిరింటెండెంట్ సురేష్‌కుమారకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చౌళ్లతండా ప్రాథమిక పాఠశాల భవనం శిధిలావస్థలో ఉన్నప్పటికీ నూతన భవనం ఏర్పాటు చేయడంలో అధికారులు దృష్టిసారించట్లేదన్నారు. భవనం పైకప్పు పెచ్చులు ఊడి పడడంతో విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ విద్యను అభ్యసిస్తున్నారని, బడికి వెళ్లిన పిల్లలకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలతో ఇంటికి చేరుతారో అని భయబ్రాంతులకు గురవుతున్నారన్నారు. పాఠశాలను వదిలేసి చెట్లకొంద పాఠాలు చెప్పే దుస్థితి ఏర్పడిందన్నారు. వెంటనే నూతన భవనాన్ని ఏర్పాటు చేసి మౌళిక వసతులు కల్పించాలని లేనియెడల భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలుచేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాదావత్ రాంబాబు, అరవింద్, సాయికుమార్, ఉదయ్‌కిరణ్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవుల సంక్షేమానికి కృషిచేస్తాం



మహబూబాబాద్, జూన్21, ప్రభాతవార్త

క్రైస్తవుల సంక్షేమానికి తమవంతు కృషిచేస్తామని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్,సీతామహాలక్ష్మి దంపతులు అన్నారు. బుధవారం రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని సిఎస్‌ఐ చర్చిలో ఫాదర్స్ బిషప్స్, ఫాస్టర్స్, మతపెద్దలు సర్వమత ప్రార్ధన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి హాజరైన ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. క్రైస్తవుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎండి.ఫరీద్, కేసముద్రం వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ నీలం దుర్గేష్, క్రిస్టియన్‌కోఆప్షన్ అనితమహేందర్, కౌన్సిలర్‌లు యాళ్ల పుష్పలతారెడ్డి, మార్నేని శ్రీదేవి, గద్దె రవి, గోగుల రాజు, ఫాదర్ కాంతారావు, బిషప్ మల్లెపాక తిమోతి, ప్రేమానందం, పీటర్, సైమన్, ఇజ్రాయిల్, జాన్‌ప్రభాకర్, లాల్‌సింగ్, జేమ్స్, ప్రభుచరణ్ పాల్గొన్నారు.

## చలో మానుకోటను విజయవంతం చేయాలి

మరిపెడ, జూన్21, ప్రభాతవార్త

తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా మహాసభ జూలై 7న మహబూబాబాద్‌లో జరుగనుందని ఈ సభను విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు పెరం వీరస్వామి అన్నారు. బుధవారం స్థానిక విశ్రాంతి భవన్‌లో గొడపత్రికను ఆవిష్కరించారు. ఆర్టికల్ 3ప్రకారం ఏకలవ్యలకు, వెనుకబడిన తరగతులకు చెందిన వారికి అభివృద్ధి నిధులు కేటాయించాలని ఉన్నప్పటికి ప్రభుత్వాలు నిధులు కేటాయించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో సంఘానికి 5ఏకరాల భూమిని కేటాయించాలన్నారు. గిరిజన బంధు పథకంలో తమను వర్తిం పచేయాలన్నారు. జూలై7న జరిగే భారీ బహిరంగ సభకు ఏకలవ్య సభ్యులందరు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కుంభం ప్రశాంత్, మండల అధ్యక్షుడు కట్ట రవీందర్, నవీన్, అంగడి రమేష్, నాయకులు వెంకన్న, శ్రీరాములు పాల్గొన్నారు.

## ప్రపంచ మానవాళి ఆరోగ్యానికి యెగా గొప్ప వరం

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూన్21, ప్రభాతవార్త



ప్రపంచ మానవాళి ఆరోగ్యానికి యెగా గొప్ప వరం అని మహబూబాబాద్ సబ్‌జైల్ జైలర్ మల్లెల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ప్రపంచ యెగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జైలులో యెగా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా యెగా గురువు ఉమ్మగాని అరుణ్‌కుమార్ విచారణ ఖైదీలకు, జైలు సిబ్బందికి యెగా శిక్షణ ఇచ్చారు. అనంతరం జైలర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. యెగా అనేది మానవ దైనందిక జీవితంలో భాగం కావాలన్నారు. పూర్వకాలం నుండే మనదేశంలో ప్రసిద్ధిగాంచిన యెగాను ప్రతి సంవత్సరం జూన్21న ప్రపంచ యెగా దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి గుర్తించడం భారతీయులందరికి గర్వకారణం అన్నారు. సమాజంలో వస్తున్న మార్పులకు, జరుగుతున్న పరిణామాలకు, మనిషి మస్తిష్కంలో మెదలుతున్న వికృతమైన ఆలోచనలను, తీవ్ర భావోద్వేగాలను యెగా సాదనతో కట్టడి చెయవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సిటిజన్ ఫొరం సభ్యుడు శంతన్ రామరాజు, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## మైనార్టీ రెసిడెన్షియల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్, జూన్21, ప్రభాతవార్త

జిల్లాలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌లో ప్రవేశాలకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి బి.శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 సంవత్సరానికి భర్తీకాని సీట్లను భర్తీచేయుటకు అర్హులైన బాలబాలికల నుండి ధరకాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. మహబూబాబాద్, డోర్నకల్, తొర్రూరు మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో 5నుండి 10వ తరగతులలో ఖాళీగా ఉన్న 127సీట్లలో ప్రవేశం పొందుటకు ధరఖాస్తులు చేసుకోవాలని, ధరఖాస్తు ఫారాలు సంబందిత మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల యందు లభిస్తాయన్నారు. పూర్తి వివరాలకు 7331170852, 9550950343, 7995057927, మహబూబాబాద్, డోర్నకల్, తొర్రూరు మైనార్టీ పాఠశాలల ప్రిన్సిపాల్స్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## మెడికల్‌షాపులో చోరీ

సీరోలు, జూన్21, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరిగూడెం గ్రామంలో మధు మెడికల్‌షాపు నందు చోరి జరిగి రూ.2వేలు, 15వేల విలువైన మందులు అపహరణకు గురైన సంఘటన బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. గ్రామస్థులు, మెడికల్‌షాప్ యజమాని కథనం ప్రకారం.. మండలంలోని కాంపెల్లి గ్రామానికి చెందిన రెపాల వెంకన్న ఉప్పరిగూడెం గ్రామంలో మెడికల్‌షాపు నిర్వహిస్తుండేవాడు. రోజువారి కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం 8.30గంటలకు షాపుకు వెళ్లి రాత్రి 9గంటలకు షాప్ బంద్‌చేసి తిరిగి ఇంటికి వస్తుండేవాడు. ఈక్రమంలో బుధవారం ఉదయం షాప్ తెరువడానికి వెళ్లిన వెంకన్న షాప్ వెనుక తాళాలు పగులగొట్టి ఉండడంతో పోలీసులకు సమాచారం అందించాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు షాప్‌ను పరిశీలించారు. కౌంటర్‌లోని నగదు రూ.2వేలు, షాప్‌లో 15వేల విలువైన మందులను వెనుకబాగం నుండి తాళం పగులగొట్టి చోరికి పాల్పడ్డారని వెంకన్న పోలీసులకు పిర్యాదు చేశాడు. సీరోలుపోలీసులు కేసు నమోదుచేసుకొని క్లూస్‌టీం ద్వారా వెలిముద్రలను పరిశీలించి వెంకన్న పిర్యాదు మెరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## మానవహక్కుల సంఘం జిల్లా వర్కింగ్ చైర్మన్‌గా యాకుబ్‌పాషా

మహబూబాబాద్, జూన్21, ప్రభాతవార్త



ప్రపంచ మానవహక్కుల సంఘం మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ చైర్మన్‌గా షేక్ యాకుబ్‌పాషా బుధవారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర చైర్మన్ సాయికుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. యాకుబ్‌పాషా వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ పేదవాళ్లకు సహాయం చేస్తూ మానవ హక్కుల ఉల్లంఘన జరిగితే తక్షనమే స్పందించే మనస్తత్వాన్ని గుర్తించి ఈ బాధ్యత అప్పగించడం జరిగిందన్నారు. యాకుబ్‌పాషా మాట్లాడుతూ.. నాకు ఈ అవకాశం కల్పించిన ప్రపంచ మానవ హక్కుల సంఘం జాతీయ చైర్మన్ ఎం.సుబ్బారెడ్డికి, రాష్ట్ర చైర్మన్ సాయిగౌడ్, ప్రపంచ మానవ హక్కుల రాష్ట్ర సెక్రటరీ ఇరుగు సతీస్, బోర్డు ఆఫ్ డైరెక్టర్ మహబూబాబాద్ జిల్లా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. నాపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించినందున మరింత కష్టపడి విదులు నిర్వహిస్తానన్నారు. సంఘం బలోపేతానికి కృషిచేస్తానన్నారు.

## ఉద్యమంలో ప్రొ.జయశంకర్ పాత్ర మరువలేనిది



మహబూబాబాద్, జూన్21, ప్రభాతవార్త

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర మరువలేనిదని తెలంగాణ రాష్ట్ర ఆదివాసి చైర్మన్, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి డాక్టర్ బెల్లయ్యానాయక్ అన్నారు. బుధవారం ప్రొఫెసర్ జయంశంకర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు, ఉర్దు, హింది, ఇంగ్లీషు భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. తెలంగాణ సమాజం జయశంకర్‌ను ఎన్నటికి మరువదని అన్నారు. ఆయన కలలుగన్న తెలంగాణ రాష్ట్ర సాకారం కావాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించితేనే సాధ్యమవుతుందని, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ నుండి ఇంటికి పంపించి తెలంగాణను ప్రసాదించిన కాంగ్రెస్‌పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఒబిసి జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్నయాదవ్, ఎస్టిసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్‌నాయక్, కిసాన్‌సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్, మాజీ పట్టణ అధ్యక్షుడు ముల్లంగి ప్రతాప్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ఎస్టిసెల్ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్‌నాయక్, బోడరవినాయక్, తేజావత్ శంకర్, యుగేందర్‌రెడ్డి, బానోత్ విష్ణు, తేజావత్ వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పిని కలిసిన డోర్నకల్ సిఐ



మహబూబాబాద్, జూన్21, ప్రభాతవార్త

ఇటీవల డోర్నకల్ నూతన సిఐగా బాధ్యలు స్వీకరించిన సిఐ ఉపేందర్‌రావు బుధవారం ఎస్పి శరత్‌చంద్రపవార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పికి పూలమొక్కను అందజేశారు.

# ఆలయాల్లో ఆధ్యాత్మిక దినోత్సవం

నెల్లికుదురు, జూన్ 21, ప్రభాతవార్త





తెలంగాణ సాధించుకుని 10 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఎంతో అర్భాటంగా జూన్ 2 నుండి నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో బుధవారం తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవంను ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో మండల కేంద్రంలోని శివాలయంలో ఆలయ ఆర్చకులు వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎర్రబెల్లి మాదవి నవీన్‌రావు, స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి, ఎంపిటీసి వెన్నాకుల వాణిశ్రీనివాస్, భక్తులు, అంగన్‌వాడీలతోపాటు పలువురు పాల్గొన్నారు.

### ఇనుగుర్తిలో

ఇనుగుర్తి : మండల కేంద్రంలోని లక్ష్మినర్సింహా స్వామి ఆలయంలో దశాబ్ది ఉత్సవాలను పురష్కరించుకుని ఆలయ అర్చకులు పూజారి తిరునహరి కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దార్ల రాంమూర్తి, ఎంపిటీసి పింగిలి రజిత శ్రీనివాస్‌తోపాటు భక్తులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ సభను విజయవంతం చేయాలి

**-బిజెపి అర్బన్ అధ్యక్షుడు సామల మధుసూదన్ రెడ్డి**

భూపాలపల్లి, జూన్ 21, ప్రభాతవార్త



భూపాలపల్లి జిల్లాకేంద్రంలో శ్రీ భక్తాంజనేయ దేవస్థానం ఐటిఐ కాలేజ్ పక్కన నేడు సాయంత్రం 5గంటల ప్రాంతంలో నిర్వహించే బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ భరీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజేపి అర్బన్ అధ్యక్షుడు సామల మధుసూదన్ రెడ్డి బుధవారం పిలుపునిచ్చారు. ఈమేరకు సభ ఏర్పాట్ల తీరును వారు పరిశీలించారు. ఈకార్యక్రమంలో అర్బన్ ప్రధాన కార్యదర్శి తుమ్మేటి రాంరెడ్డి, అర్బన్ ఉపాధ్యక్షుడు కోరే సుధాకర్, తోట ఓదేలు, కరివేద మనోహర్ రెడ్డి, జోగుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పిడిసిల్లకు ఉత్తమ అవార్డు

మొగుళ్లపల్లి, జూన్ 21, ప్రభాతవార్త



మండలంలోని పిడిసిల్లా గ్రామ పంచాయతీకి ఉత్తమ హరిత అవార్డ్ అందుకుంది. మంగళవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భానతిలో జరిగిన అటవి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ హరితోత్సవ కార్యక్రమంలో అటవీశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, హోం మంత్రి మహమ్మద్ అలీ చేతుల మీదుగా సర్పంచ్ నైనకంటి ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి శ్రీకాంత్ ఉత్తమ హరిత గ్రామ పంచాయతీ అవార్డు, సేవా పత్రం అందుకున్నారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం హరిత తెలంగాణగా మార్చడానికి ఎంతగానో కృషి చేస్తుందని, నేడు గ్రామాల్లో పల్లె ప్రకృతి వనం లాంటి బృహత్తర కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టిందన్నారు. అవార్డు అందజేసిన ప్రభుత్వానికి, జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు.

## డోజర్ ట్రాక్టర్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు


భూపాలపల్లి రూరల్, జూన్ 21, ప్రభాతవార్త



భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని గణేష్ చౌక్ హనుమాన్ ఆలయం ఎదురుగా డోజర్ ట్రాక్టర్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..వరంగల్-1 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కాళేశ్వరం వైపు నుంచి భూపాలపల్లికి వస్తున్న క్రమంలో మార్గ మధ్యలో హనుమాన్ టెంపుల్ ఎదురుగా వెళ్తున్న భూపాలపల్లి మున్సిపల్‌కు చెందిన డోజర్ ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీకొంది. ఈఘటనలో బస్సు ముందు భాగం ట్రాక్టర్ వెనుక భాగం ధ్వంసం అయింది. కానీ ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. పెను ప్రమాదం తప్పింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదంకు కారణమైన బస్సును స్టేషన్‌కు తరలించారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

మల్హార్‌రావు, జూన్ 21, ప్రభాతవార్త



అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండలకేంద్రమైన తాడిచర్లలోని గిరిజన సంక్షేమ వసతి గృహ ఆవరణలో యోగ దినోత్వసాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ..యోగ అనేది పదం సంస్కృతం నుండి వచ్చిన పదమన్నారు. శరీరం, మనస్సును ఏకం చేయడం అని అరథం అని అన్నారు. భారత దేశంలో ఉద్భశించిన యోగా ప్రపంచ వ్యాప్తంగా ఆచరించబడుతోందన్నారు. ఈకార్యక్రమంలో మంథని నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు, ఎన్‌హెచ్‌ఆర్సీ జిల్లా ఉపాధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్, కోటగిరి శివ, రాగం సతీష్, గంగాధారి సమ్మయ్య, వైశ్య సంఘం నాయకులు కుక్కడపు వెంకటేశ్వర్లు, బెజగం సతీష్, చల్లా మోహన్, రాగం విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీందర్ రావు కృతజ్ఞతలు తెలిపారు.

# తొర్రూరు వార్త

## చిన్నారులను అశీర్వదించిన డాక్టర్ సీతామహాలక్ష్మి

నెల్లికుదురు, జూన్ 21, ప్రభాతవార్త



మండలంలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన చదల యాకాంతం..సుఖన్య దంపతుల కుమార్తే ప్రణితికి నూతన వస్త్ర, ఫలపుష్పలంకరణతోపాటు కూమారుడు ప్రణదీఫ్‌కు పంచకట్టు వేడుకను మండలంలోని ఎంకెఅర్ గార్డెన్‌లో బుధవారం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి చిన్నారులను అశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు, రైతు బంధు మండల కోఆర్డినేటర్ కాసం వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనీల్‌గౌడ్, నెల్లికుదురు సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి, మునిగలవీడు సర్పంచ్ నల్లాని నవీన్‌రావు, బిఅర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్ష, వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్, గజ్జల వినోద్‌రెడ్డి, వెన్నాకుల శ్రీనివాస్, కారం ప్రశాంత్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా యోగా దినొత్సవం

ఇనుగుర్తి, జూన్ 21, ప్రభాతవార్త



అంతర్జాతీయ యోగా దినొత్సవంను పురష్కరించుకుని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో వ్యాయామ ఉపాద్యాయులు రాజేందర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా యోగా దినొత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఎచ్ఎం బత్తిని రాజేందర్ మాట్లాడుతూ....యోగాతో మొండి జబ్బులను సైతం నయం చేసుకోవచ్చునన్నారు. ప్రతి ఒక్కరు నిత్యం యోగా చేయడం ఎంతో శ్రేయస్కరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు గోపి, యాకయ్య, యాదగిరి, ప్రవీణ్, కె యాకయ్య, బిక్షపతి, శ్రీనివాసరావు, లక్ష్మి, శిరీష, యాకుబ్‌పాష తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కు అందజేత

మల్హార్‌రావు, జూన్ 21, ప్రభాతవార్త



మండలంలోని రుద్రారం గ్రామ పంచాయతీ పరిధిలోని పాత రుద్రారం గ్రామానికి చెందిన జాడీ లక్ష్మి ఇటీవల అనారోగ్యానికి గురై ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొంది సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.34వేల చెక్కును పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు బుధవారం అందజేశారు. అనంతరం రుద్రారం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన స్వర్ణాకర్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు రాఘవరెడ్డి, యాదగిరి రావు, నారాయణ, వెంకటేష్, సదానందం, రజనీకాంత్ పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వేను వేగవంతం చేయాలి

**కేసముద్రం, జూన్ 21, ప్రభాతవార్త**
ఇంటింటి ఓటర్ సర్వేను వేగవంతం చేసి ఈనెల 22లోగా పూర్తి చేయాలని మహబూబాబాద్ ఆర్డీఓ కొమురయ్య ఆదేశించారు. మండలంలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా ఇంటింటి సర్వేను బుధవారం ఆయన పరిశీలించిన అనంతరం తహసిల్ కార్యాలయంలో సిబ్బంది, సూపర్‌వైజర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్వే చేస్తున్న వారు విధిగా ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్లజాబితాలో ఉన్న వివరాలను సరిచూసుకునే విధంగా సూచనలు ఇవ్వాలన్నారు. కొత్తగా ఓటరు నమోదు కొరకు ఫామ్-6, మృతి చెందిన ఓటరు విషయంలో ఫామ్-7, ఓటరు కార్డులో తప్పుల సవరణకు ఫామ్-8లను ఉపయోగించి సంబంధిత వివరాలను స్పష్టంగా వాటిల్లో నమోదు చేయాలని సూచించారు. తహసిల్దార్ సాంబశివుడు ఈ సమావేశంలో పాల్గొన్నారు.




## సిఐగా భాధ్యతలు చేపట్టిన ఫణిధర్

**గూడూరు, జూన్ 21, ప్రభాతవార్త**

గూడూరు సిఐగా కె.ఫణిధర్ బుధవారం భాధ్యతలు చేపట్టారు. 2009లో ఎస్ఐగా నియామకమై 2021లో సిఐగా పదోన్నతి పొందిన ఫణిధర్ తొలుత ఆదిలాబాద్ జిల్లాలో ఆ తర్వాత మొన్నటి వరకు మహబూబాబాద్ డిసిఆర్‌బి, స్పెషల్ బ్రాంచి సిఐగా విధులు నిర్వహించారు. కాగా ఇటీవల జరిగిన బదిలీల ప్రక్రియలో ఫణిధర్ గూడూరు సిఐగా బదిలీపై రాగా ఇక్కడ సిఐగా పని చేసిన యాసిన్ మహబూబాబాద్ స్పెషల్ బ్రాంచి సిఐగా బదిలీపై వెళ్లారు. సిఐగా భాధ్యతలు చేపట్టిన ఫణిధర్ ఆ తర్వాత ఎస్పీ శరత్‌చందర్‌పవార్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు.

## గూడూరులో యోగా దినోత్సవం



**గూడూరు, జూన్ 21, ప్రభాతవార్త**
అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని గూడూరు సిహెచ్‌సి ప్రాంగణంలోని ఆరోగ్య స్వస్థత కేంద్రంలో బుధవారం ఉదయం యోగసనాలు సాధన చేసారు. హోమియో డిస్పెన్సరీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శిక్షకుడు యోగాసనాలు సాధన చేయించారు. యోగా దినోత్సవంలో తహసిల్దార్ అశోక్‌కుమార్, సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్, వైద్యాధికారిణి రజితతో పాటు పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## పంచాయతి కార్యదర్శికి పిహెచ్‌డి పట్టా

**గూడూరు, జూన్ 21, ప్రభాతవార్త**

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతి జూనియర్ పంచాయతి కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న బోడ రమేష్‌నాయక్‌కు కాకతీయ యూనివర్సిటీ బుధవారం పిహెచ్‌డి ప్రధానం చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంబిఎ, త్రిబుల్ ఎంఎ, బిఈడి పూర్తి చేసి జెపిఎస్‌గా విధులు నిర్వహిస్తూనే కాకతీయ యూనివర్సిటీ సోషియాలజీ ప్రొఫెసర్ టి.శ్రీనివాస్‌గారి పర్యవేక్షణలో 'ఛేంజింగ్ ట్రెండ్స్ ఇన్ ట్రైబల్ సొసైటీ, సోషియో ఎకనమిక్ అండ్ కల్చరల్ సిస్టం ఆఫ్ లంబాడాస్ ఇన్ మహబూబాబాద్ డిస్ట్రిక్ట్' అనే అంశంపై పరిశోధన వ్యాసాలను సమర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ, అంతర్జాతీయ సెమినార్లలో పాల్గొని ఎన్ఎఫ్ఎస్‌టి ఫెలోషిప్‌కు ఎంపికైనట్లు తెలిపారు. మండలంలోని చిన్నఎల్లాపురం గ్రామానికి చెందిన రమేష్‌నాయక్ జూన్ 2020లో బ్రాహ్మణపల్లి పంచాయతి కార్యదర్శిగా భాధ్యతలు చేపట్టారు. కాగా పిహెచ్‌డి పట్టా పొందిన రమేష్‌నాయక్‌ను పలువురు అభినందించారు.

## కేసముద్రంలో జయశంకర్ వర్ధంతి



**కేసముద్రం, జూన్ 21, ప్రభాతవార్త**
తెలంగాణ జాతిపిత దివంగత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతిని కేసముద్రం మండల కేంద్రంలో బుధవారం నిర్వహించారు. స్థానిక అమరవీరుల స్తూపం వద్ద మండలానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఆధ్వర్యంలో ఈ వర్ధంతి వేడుక ఏర్పాటు చేయగా ఈ సందర్భంగా జయశంకర్ చి త్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేసిన నాడే ఆయనకు నిజమైన నివాళిని అర్పించినవారమవుతామని అన్నారు. కార్యక్రమంలో ఉద్యమకారుల మండల కన్వీనర్ కొలిపాక వెంకన్న, చాగంటి కిషన్, పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు సామల నర్సయ్య, వేం నర్సింహారెడ్డి, సోమారపు వెంకటయ్య, బల్‌మోహన్, వంగాల అశోక్, నల్గొండ యాకయ్య, మడత నారాయణ, కృష్ణ పాల్గొన్నారు.

## గ్రూప్-4 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎసి



**గూడూరు, జూన్ 21, ప్రభాతవార్త**
గూడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రూప్-4 పరీక్షా కేంద్రాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ డేవిడ్ బుధవారం పరిశీలించారు. వచ్చే నెల 1న ప్రభుత్వం పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆధ్వర్యంలో గ్రూప్-4 పరీక్షలు నిర్వహిస్తున్న క్రమంలో గూడూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలుర హైస్కూల్, చంద్రుగూడెంలోని బాలికల గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసారు. కాగా పరీక్షల నిర్వహణకు ఆయా విద్యా సంస్థలలోని గదులను సిద్ధం చేసే దిశగా అడిషనల్ కలెక్టర్ బుధవారం పరిశీలించి స్థానిక అధికారులకు పలు సూచనలు చేసారు. ఆయా విద్యా సంస్థల హెచ్ఎంలు, ప్రిన్సిపాల్‌తో మాట్లాడి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అశోక్‌కుమార్, సర్పంచ్ రమేష్‌నాయక్ పాల్గొన్నారు.

## మధ్యాహ్నభోజనం తనిఖీ చేసిన తహసిల్దార్

**గూడూరు, జూన్ 21, ప్రభాతవార్త**
మండలంలోని వివిధ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్నభోజన కార్యక్రమాన్ని తహసిల్దార్ అశోక్‌కుమార్ బుధవారం పరిశీలించారు. ఈ మేరకు ఆయా విద్యాసంస్థలను సందర్శించిన తహసిల్దార్ మధ్యాహ్నభోజనం తయారు చేస్తున్న వారితో మాట్లాడి వివరాలు సేకరించారు. కిచెన్ షెడ్ల నిర్వహణను పరిశీలించి పలు సూచనలు చేసారు. మెను ప్రకారం నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందివ్వాలని కోరారు. అనంతరం బొద్దుగొండ ప్రాథమికోన్నతపాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను, ఇంటింటికి నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా సవరణ సర్వేను ఆయన పరిశీలించారు.



## కోదండరామ వైద్య కమిటి

**గంగారం, జూన్ 21, ప్రభాతవార్త**

మండలంలోని కోమట్లగూడెం కోదండరామాలయంలో అంబులెన్స్ సేవల కోసం నూతనంగా కమిటీని ఏర్పాటు చేసారు. కోదండరామ వైద్య కమిటీ పేరుతో ఏర్పాటు చేసిన ఈ కమిటీకి చైర్మన్‌గా ప్రతాపని శ్రీకాంత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రసిడెంట్లుగా పల్లె సురేష్, గిరిగాని రవి, కొండూరి సంతోష్, దుర్గం వేణు, కూనూరి అశోక్, గడ్డం శ్రావణలను ఎన్నుకోగా డైరెక్టర్లుగా కోమట్లగూడెం, నర్సుగూడెం, చింతగూడెం, జంగాలపల్లి, కాటినాగారం, పెద్దఎల్లాపురం, బావురుగొండ గ్రామాల నుండి 30 మందిని ఎన్నుకున్నట్లు బుధవారం ప్రకటించారు.

# గురుకుల సీట్ సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థి

**రఘునాథపల్లి, జూన్ 21 ప్రభాతవార్త :**
రఘునాథపల్లి మండలకేంద్రంలోని మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థి గురుకుల సీటు సాధించాడు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నాల్గవ తరగతి చదువుతున్న కల్వగూరి హర్షిత్ గురుకుల ప్రవేశ పరీక్ష వ్రాయగా ఉత్తమ ప్రతిభ కనబరిచి సీటు పొందారని అన్నారు. తమ పాఠశాలలో ఉపాధ్యాయులు నాణ్యమైన బోధనతో విద్యార్థులను తీర్చిదిద్దడం అభినందనీయం అని ఎస్ఎంసీ చైర్మన్ ఎండి రఫీ అన్నారు. ఈసందర్భంగా విద్యార్థినిని వారు అభినందించారు.

# జిల్లాలో 'బలవర్ధక బియ్యం' కొరతా!





**ఫోర్టిఫైడ్ బియ్యం నిల్వలు జిల్లాలో ఉన్నప్పటికి నాన్ ఫోర్టిఫైడ్ బియ్యం ఇస్తున్న అధికారులు**

**పక్క జిల్లాలు నాణ్యతలేని వదిలేసిన మిగులు బియ్యం జిల్లాలో పంపిణీ**

**ప్రభుత్వం అందిస్తున్నా, అధికారుల నిర్లక్ష్యంతో అందని బియ్యం**

**బియ్యం నిల్వలు ఉన్నప్పటికి, పక్క జిల్లాలకు పనికిరాని బియ్యం**

**మహాబాద్ జిల్లా ప్రజలకు ఏలా పనికొస్తాయి...**

**బలవర్ధక బియ్యంకోసం జిల్లా ప్రజల ఎదురుచూపు**

**జిల్లాలో ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్**

ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్ :

**ప్రభుత్వ అశయం గొప్పదే, ప్రజలకు బలవర్ధక ఆహారాన్ని అందించడం హర్షింపతగ్గ విషయమే. కానీ జిల్లాలో అధికారులు అమలు చేయకపోవములో ఆంతర్యమేమిటీ ? జిల్లాలో ప్రభుత్వం ఫోర్టిఫైడ్ బియ్యం నిల్వచేయలేదా ? అన్ని జిల్లాల్లోని ప్రజలకు ప్రజాపంపిణీ ద్వార అందచేస్తున్న ఫోర్టిఫైడ్ బియ్యం కేవలం మహాబాద్ జిల్లా ప్రజలకు మాత్రమే ఎందుకు ప్రజాపంపిణీ వ్యవస్థద్వార పంపిణీ కావటం లేదు.**

ఫోర్టిఫైడ్ బియ్యం అంటే బలవర్ధక బియ్యం. సాధరణ బియ్యంలో పోషక విలువలు పెంచేందుకు కృత్రిమ విటమిన్లు, సప్లిమెంట్లు కలుపడాన్నే ఫోర్టిఫైడ్ ( బలవర్ధక బియ్యం ) అంటారు. బియ్యం, ఇతర ఆహార ధాన్యాలతో ఫోర్టిఫైడ్ బియ్యం కన్నెల్స్ ను కలిపి సరఫరా చేయడం ద్వార,తెలంగాణ ప్రజల్లో పోషక ఆహారలోపాన్ని నివారించోచ్చని భారత ప్రభుత్వం భావించింది..కేంద్ర ఆహార,ప్రజా పంపిణీ శాఖ సిఫారస్‌తో రాష్ట్రప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని బియ్యంలో అన్ని పోషకకాలు కలిపిన బియ్యంను మాత్రమే ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వార పంపిణీ చేయాలని,అది 2023 జూన్ మాసము నుండి తెలంగాణ ప్రజలకు ఇవ్వబోతున్నట్లు ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదేశాల మేరకు సివిల్‌సప్లై మంత్రి గంగుల కమలాకర్ తెలిపిన విషయం విదితమే.

**ఫోర్టిఫైడ్ రైస్ కన్నెల్స్ ను ఏలా తయారు చేస్తారు ?**

బియ్యాన్ని పిండిగా మార్చి ప్రతి కిలో బియ్యానికి 28 మి,గ్రా 42.5 మిల్లిగ్రాముల ఐరన్ ,జింక్,75 మిల్లి గ్రాముల నుండి 125మిల్లి గ్రాముల పోలిక్ ఆసిడ్, విటమిన్..12 వంటి విటమిన్లను,పోషకాలను కలిపి అనంతరం అపిండి బియ్యం పొలికతో కన్నెల్స్ గా మార్చుతారు.

ప్రభుత్వ అశయం గొప్పదే, ప్రజలకు బలవర్ధక ఆహారాన్ని అందించడం హర్షింపతగ్గ విషయమే. కానీ జిల్లాలో అధికారులు అమలు చేయకపోవములో అంతర్యమేమిటీ ? జిల్లాలో ప్రభుత్వం ఫోర్టిఫైడ్ బియ్యంను నిల్వలను చేయలేదా ? అన్ని జిల్లాల్లోని ప్రజలకు ప్రజాపంపిణీ ద్వార అందచేస్తున్న ఫోర్టిఫైడ్ బియ్యం కేవలం మహాబాద్ జిల్లా ప్రజలకు మాత్రమే ఎందుకు ప్రజాపంపిణీ వ్యవస్థద్వార పంపిణీ కావటం లేదు.పక్కజిల్లాలో ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణి చేస్తున్న క్రమంలో అజిల్లాలు పంపిణీ చేయకండా వదిలేసినా నాన్ ఫోర్టిఫైడ్ బియ్యంను జిల్లాలోని ప్రజాపంపిణీ ద్వార ప్రజలకు పంపిణీ చేయాల్సిన పరిస్థితి ఏమిటీ ? ప్రభుత్వం ఫోర్టిఫైడ్ బియ్యం జూన్ నెల పంపిణీ చేయాలని హుకుం జారీ చేసినా జిల్లాలో ఎందుకు పంపిణీ చేయడం లేదు. ఇది అధికారుల నిర్లక్ష్యమా..! ప్రభుత్వ వైఫల్యమా..?

జిల్లాలో ఫోర్టిఫైడ్ బియ్యం నిల్వలు ఉన్నప్పటికి,అయా జిల్లాల వారు వదిలేసిన నాన్ ఫోర్టిఫైడ్ బియ్యంను వందలకొద్ది కిలోమీటర్ల దూరం నుండి జిల్లా గోదాలముకు తరలించే క్రమంలో సమయానికి బియ్యం తరలింపులు గ్రామీణ రేషన్‌షాపులకు చేరకపోవడంతో ప్రతినెల 1వ తేదినుండి బియ్యం ఇస్తారు అనే ప్రణాళిక పోయి, ఏనెలలో ఎప్పుడిస్తారో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంటుందని వినియోగదారులు వాపోతున్నారు. జిల్లాలో దాదాపు 550పై చిలుకు ఉన్న ప్రభుత్వ రేషన్ షాపుల ద్వార ప్రతినెల బియ్యం తీసుకునే లబ్దిదారులకు సరిపడా ఫోర్టిఫైడ్ బియ్యం నిల్వలు ఉన్నాయనేది విశ్వసీయ సమాచారం.జిల్లాలో ఫోర్టిఫైడ్ బియ్యం సరిపడ నిల్వలు ఉన్నప్పటికి పక్క జిల్లాలు వదిలేసిన పనికిరాని, నాణ్యతలేని నాన్ ఫోర్టిఫైడ్ బియ్యంను పంపిణీ చేస్తున్నారంటే ఇది ఖచ్చితంగా అధికారుల నిర్లక్షమే అని బహిరంగంగా ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి జిల్లాలో బలవర్ధక (ఫోర్టిఫైడ్)బియ్యంను సరఫరా చేయాలని కోరుతున్నారు.


ప్రభుత్వం ప్రజలకు బలవర్ధక బియ్యంను పంపిణీ చేయాలని వరం ఇచ్చినప్పటికి, జిల్లా అధికారులు అమలు పర్చకపోవడంతో దేవుడు వరం ఇచ్చినా,పుజారి అడ్డుకున్నట్లు జిల్లా వినియోగదారుల పరిస్దితి నెలకొందని,అధికారులు జిల్లాలో బలవర్ధక బియ్యంను పంపిణీ చేయించాలని జిల్లా రేషన్‌కార్డుల వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.

## మూగజీవాల అక్రమ వదను నియంత్రించాలి: కలెక్టర్ సిక్తాపట్నాయక్

ప్రభాతవార్త- హన్మకొండ:

మూగజీవాల అక్రమ రవాణ, గోవద నియంత్రణ చర్యలను పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. బుదవారం జంతుహింస నిరోధక సొసైటి జనరల్ బడీ సమీవేశాన్ని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. ఈ సమావేశానికి హనుమకొండ జిల్లా కలెక్టర్, చైర్మన్ సిక్తాపట్నాయక్ అధ్యక్షతన ఈ నెల 29న జరుగుతున్న బక్రీద్ పండగ సందర్భంగా ఆవుల అక్రమ రవాణా నిరోధించడానికి గోవధ నిరోధక చట్టం కింద పశువైద్య, పశుసంర్ధక శాఖ పోలీస్ అటవీశాఖ, రవాణా, మార్కెటింగ్, శాఖల, ఎన్‌జీవోల సంయుక్త కార్యచరణ సమీక్షించారు. నిబంధనలను పాటించకుండా మూగజీవాలను కృరత్వంగా రవాణా చేసే వాహనాలను సీజ్ చేయాలని యజమానులపై కేసు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పశువైద్య, పశుసంర్ధక శాఖ ఆధ్వర్యంలో జంతు సంరక్షణ జాగ్రత్తలపై జంతు రవాణాలో జాగ్రత్తలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా జిల్లాలో చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. అక్రమంగా రవాణా చేసి పట్టుబడిన వాహనాలలోని పశువుల పర్యవేక్షణ కోసం ఎనిమల్ హెల్త్ కేర్ సెంటర్ ఏర్పాటు చేయడానికి ఐదు ఎకరాల స్థలం కేటాయిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. వెంకటనారాయణ, జిల్లా పవువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి ఎస్.వెంకటేశ్వరరావు, జడ్పి సీఈవో కే. కిరణ్‌కుమార్, ఎసిపి హనుమకొండ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు

కాటారం, జూన్ 21, ప్రభాతవార్త

కాటారం మండలంలోని వివిధ ఆలయాలకు ధూపదీపా నైవేద్యాల కింద మంజూరు ఇప్పించినందుకు ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రబాకర్ రెడ్డి బుధవారం ప్రకనటలో పేర్కొన్నారు.

## ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి..

పిఏసిఎస్ చైర్మన్ సోమ శాంతకుమార్

మహముత్తారం, జూన్ 21, ప్రభాతవార్త

ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉంటూ వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నట్లు మహముత్తారం పిఏసిఎస్ చైర్మన్ సోమ శాంతకుమార్ బుధవారం తెలిపారు. మండలంలోని కనుకునూర్ గ్రామంలో బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించగా శాంతకుమార్ దంపతులు ప్రత్యేక పూజలను నిర్వహించి వేడుకున్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.





